విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 25 ఆగస్టు 2024

సచివాలయ వ్యవస్థ ప్రక్షాళన

- సిద్ధమవుతున్న కూటమి ప్రభుత్వం
- క్లస్టర్ విధానం అమలుకు ప్రయత్నాలు
- కొన్ని శాఖల ఉద్యోగులను మాతృ శాఖకు అప్పగించే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రెండువేల మంది జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కొక్క కేంద్రంలో 10 నుంచి 14 మంది వరకు ఉద్యోగులు పనిచేస్తున్నారు. కొన్నిశాఖల వారికి సచివాలయాల్లో పనులు లేకుండా ఖాళీగా ఉంటున్నారు. ఏలూరు జిల్లాలో 547, పశ్చిమ గోదావరి జిల్లాలో 409గ్రామ సచివాలయాలు కలిపి ఉన్నాయి. ఆయా సచివాలయాల్లో పదివేల మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తు న్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అక్కడ పనిచేసే ఉద్యోగుల్లో కొందరికి పనిభారం ఎక్కువ ఉండగా మరికొందరికి అసలు పనులు లేకపోవడంతో ప్రక్షాళన తప్పనిసరి అని నిర్ణ యానికి వచ్చినట్లు సమాచారం.

ప్రచారానికే సచివాలయాలు

క్లస్టర్ విధానంపై సమగ్రమైన ప్రణాళికలు రూపొందించినా అది కార్యరూపం దాల్చకముందే వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాలను తీసుకొచ్చింది. ఎక్కువమందికి ఉద్యోగాలు కల్పించామన్న ప్రచారం తప్ప ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించు కోలేదు. ఈ వ్యవస్థను ఎలా ప్రక్షాళన చేయాలన్న దానిపై కూటమి ప్రభుత్వం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. గ్రామ, వార్డు సచివాలయాలకు అవసరమైన ఐదు లేదా ఆరుగురు ఉద్యోగులను అక్కడే ఉంచి మిగిలిన వారిని ఆయా మాతృ శాఖలకు పంపడం ద్వారా బలోపేతం చేసినట్లు అవుతుందని

▶మిగతా 2లో..

భూ ఆక్రమణలకు గురైన బాధితులంతా

28న విజయవాడకు తరలిరండి

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : గత వైసీపీ ప్రభుత్వం లో భూ అక్రమాలకు, అన్యాక్రాంతాలకు, భూ దందాలకు గురైన బాధితులంతా ఈనెల 28న విజయవాడ సిపిఐ కార్యాలయానికి తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటి పాక మధు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో భూ బాధితుల రాష్ట్ర సదస్సు గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్రంలో భూముల ధరలు బాగా పెరిగినందున అనేక ప్రాంతాల్లో భూములు అన్యాక్రాంతమవుతున్నాయని దొంగ పట్టాలు పుట్టించి వందల ఎకరాల భూమిని బదలాయింపు చేసుకుంటున్నారని అన్నారు. భూ అక్రమాలు వెలుగులోకి రాకుండా చేయడం కోసం రెవిన్యూ కార్యాలయాల్లో ఫైళ్ళ దహనం చేస్తున్నారని

▶మిగతా 2లో..

భూ బాధితుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: ఈ నెల 28న సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగనున్న భూ బాధితుల రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. శనివారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో భూ బాధితుల రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ను సిపిఐ నాయకులతో కలిసి కోనాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ, ప్రైవేటు భూములు వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంత మయ్యాయన్నారు. తప్పుడు డాక్యుమెంట్లతో, బినామీలతో వైసీపీ పాలకులు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో భూకబ్జా లకు పాల్పడడం జరిగిందన్నారు. ప్రజల వ్యక్తిగత ఆస్తులు, ఇళ్ళ స్థలాలు సైతం కబ్జాలకు గురికావడం జరిగిందని కోనాల గుర్తు చేశారు. ప్రజలు పోగొట్టుకున్న భూములు తిరిగి దక్కిం చేందుకు సీపీఐ రాష్ట్ర వ్యాపిత పోరాటాలకు సమాయత్తం చేయడంలో భాగంగా ఈ నెల 28 న విజయవాడ సీపీఐ రాష్ట్ర కార్యాలయం దాసరి భవన్ లో భూ బాధితుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. అన్యాయంగా భూములు కోల్పోయిన బాధితులు వ్యక్తిగత అర్జీలతో భూ బాధితుల రాష్ట్ర సదస్సుకు హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సికిలే పుష్పకుమారి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాస్, కె.మల్లేశ్వరరావు, ఎం.లక్ష్మీపతి, పార్టీ నాయకులు పతివాడ గణపతి, తాడేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

రూ. 20 కోట్లతో నామవరంలో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి పార్థసారధి

విశాలాంధ్ర-చింతలపూడి: రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. చింతలపూడి మండలం నామవరంలో శనివారం నాబార్డు నిధులు రూ. 20 కోట్లతో నిర్మించనున్న బోయగూడెం నుంచి సీతానగరం వయా శెట్టివారిగూడెం, నామవరం రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. చింతలపూడి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ రూపొందించిన జనహితం యాప్‌ను రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆ రోడ్లను అభివృద్ధిచేసి పూర్తిచేయాలనే తలంపుతో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే రోడ్లతోపాటు ప్రతి నియోజకవర్గంలో రూ. 10 నుంచి 20 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లను అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. రాష్ట్రంలో 5 ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో చింతలపూడి ఒకటిగా ప్రభుత్వం పెట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు వలన నూజివీడు, తిరువూరుకు సాగునీరు, త్రాగునీరు అందు తుందన్నారు. చింతలపూడి ప్రాజెక్టును పూర్తిచేసి

▶మిగతా 2లో..

ఇసుక రవాణాకు 134 వాహనాలు

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఉచిత ఇసుక రవాణా చార్జీలు వసూలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించిన ధరలను అనుసరించి స్లాట్ నమోదు చేసే సమయంలో రవాణా చార్జీలను వసూళ్ల చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ఆర్డీఓ కొవ్వూరు, రాజమహేంద్రవరం, మైన్స్, ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయ ఎస్డిసి, నిడదవోలు, పెరవలి తహసీల్దార్లు లతో వీడియో కాన్ఫరెన్స్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, మైన్స్ ఏ డి ఎమ్. సుబ్రమణ్యం , డి టి సి కేవి కృష్ణా రావు, ఆర్ అండ్ బి ఈ ఈ ఎస్బివి రెడ్డి లతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ ఉచిత ఇసుక రవాణా చేసే విధానంలో అధిక చార్జీల వసూలును నియంత్రించే క్రమంలో జిల్లాలో ఇసుక రవాణ చేసే వాహనాలను గుర్తించి ధ్రువీకరణ చేసే అధికారం జిల్లా రవాణా అధికారులదే అన్నారు. వారి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాలను అనుమతించడం జరుగుతుందని, ఇప్పటి వరకు 134 లారీలు జిల్లాలో వాటి వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా లో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పర్యవేక్షణ అధికారిగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు.

ఎలక్ట్రిక్ స్కూటర్ల పంపిణీ

విశాలాంధ్ర - అమలాపురం : ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయన ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇద్దరు వ్యక్తులకు ఎలక్ట్రిక్ స్కూటర్లను పంపిణీ చేసినట్టు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇద్దరు వ్యక్తులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆ ఇద్దరికీ శనివారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఎలక్ట్రిక్ స్కూటర్లను

▶మిగతా 2లో..

పేదలు, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: పేదలు, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు ఆర్ ఆర్ పేటలోని అన్నా క్యాంటీన్‌ను శనివారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి సందర్శించి, అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్యాంటీన్‌లో ఆహార పదార్థాలు రుచికరంగా ఉన్నాయన్నారు. ఏలూరులో 4, నూజివీడులో1 అన్న కాంటీన్లను ప్రారంభించారని, త్వరలో జంగారెడ్డిగూడెంలో కూడా ప్రారంభిస్తామ న్నారు. రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించారని, మరో 103 వచ్చే నెలాఖరు నాటికి ప్రారంభిస్తామ న్నారు. అందుకు ఏటా రాష్ట్ర ప్రభుత్వం రూ.236 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం రూ.5కే అందిస్తున్నామన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు ఉపయోగపడతాయన్నారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ పేదలకు పట్టెడన్నం పెట్టడానికే అన్నా క్యాంటీన్లు పెట్టామన్నారు. జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆర్ డి బలరామ్, ఎస్ ఎమ్ ఆర్ పెదబాబు, దాసరి ఆంజనేయులు, చోడే వెంకటరత్నం, ఆర్నేపల్లి తిరుపతి, మాగంటి హేమసుందర్, పిలారిశెట్టి సురేష్, మాగంటి ప్రభాకర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ పంటలో రైతులు పంట వివరాలు నమోదు చేయించాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ, ఉద్యానవన పంట వివరాలను ఈ పంట లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి సుమలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 - 25 సంవత్సరానికి ఖరీఫ్ సాగుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన ,వ్యవసాయ శాఖల ద్వారా ఈ పంట నమోదు ప్రారంభించాబించిందని ప్రతి రైతు పంట వివరాలను ఈ పంట ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదుకు దగ్గరలోని రైతు సేవా కేంద్రాలలో రైతు పొలం పాస్ బుక్ లేదా కౌలు కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు నమోదు చేయించుకోవాలి అన్నారు. నమోదైన రైతులకు ప్రభుత్వం అందించే ఉద్యాన, వ్యవసాయ శాఖల ద్వారా పథకాలు అన్ని ఈ పంట ఆధారంగానే లబ్ది పొందు తారన్నారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనారిటీ రైతులకు అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి చేకూరుతుందని ఆమె తెలిపారు. పంట నష్టాలు సంభవిస్తే నష్టపరిహారం అందుతుందని బ్యాంకులో వ్యవసాయ ఆధారిత రుణాలు, సున్నా వడ్డీ పంట రుణాలు, సబ్సిడీపై ప్రభుత్వం అందించే ఎరువులు , విత్తనాలు డ్రిప్ స్ప్రింక్లర్ ఇరిగేషన్ లబ్ది చేకూరుతుందని ఆమె తెలిపారు.

మొగల్తూరులో కొత్తపల్లి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మొగల్తూరు : మొగల్తూరు మండల కేంద్రమైన గాంధీ బొమ్మల సెంటర్ లో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మొగల్తూరు మండలంలోని జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అభిమానులు ఏర్పాటు చేసిన బర్త్ డే కేకును టిడిపి మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు మాజీ సర్పంచ్ మామిడి శెట్టి సత్యనారాయణ,పెంకే రామకృష్ణ లు కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు ఉప సర్పంచ్ బోనం నరసింహారావు, నాయకులు ముక్కు పుల్లయ్య నాయుడు, గురుజు శ్రీనివాస్, మెండే రాజేష్, గుడాల చింతన్న, మైలబత్తుల రాంబాబు,మేళం బన్ను, కర్రీ వీరస్వామి, దొంగ స్వామి, లక్కు బాలాజీ,బొల్ల చంటి, తిరుమని నరసింహ స్వామి, దాసరి శ్రీను, దుసనపూడి కోటి,పాల రాంబాబు, పెదపాటి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి లక్ష్యం చేరేవరకు కష్టపడాలి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ప్రతి విద్యార్థి తాము ఎంచుకున్న లక్ష్యం చేరేవరకు కష్టపడుతూనే ఉండాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకల పాడు గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే క్రమశిక్షణ కలిగి ఉండి ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ మోజులో పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి జీవితాలను పాడు చేసుకో కూడదని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కరాటం సాయి, జీలుగుమిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము తదితరులు పాల్గొన్నారు.

స్కూటర్ల పంపిణీ

(1వ పేజీ తరువాయి)

అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు కొత్తపేట మండలం వానపల్లి గ్రామ పంచాయతీ సంఘం పాలెంకు చెందిన ఇల్ల భగవాన్(దివ్యాంగుడు), కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి నాగమల్లేశ్వర కిరణ్‌కు ఒక్కొక్కటి 1.5 లక్షల రూపాయలు విలువ కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లను అందజేశామన్నారు. వీరిరువురికి జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి సక్రమంగా డ్రైవింగ్ చేస్తున్నారని నిర్ధారణకు వచ్చిన తర్వాత వారు కోరిన రంగు గల స్కూటర్లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి వి. సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి అశోక్‌ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక ప్రాధాన్యత

(1వ పేజీ తరువాయి)

రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన రోడ్ల అభివృద్ధిలో భాగంగా తొలి విడతలో వర్షాకాలం అనంతరం గోతులు పూడ్చి వచ్చే ఏడాదినుంచి రోడ్ల నిర్మాణానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని రోడ్లను పిపిటి మోడల్లో అభివృద్ధి పరచుకోవడం జరుగుతుంద న్నారు. ఇందులో ఏలూరు, జంగారెడ్డిగూడెం రహదారికూడా ఉందన్నారు. పొగాకు రైతులు కోరిన విధంగా సీలింగ్ లిమిట్ తీసేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరిగిందని దీని మూలంగా రైతులకు రూ. 106 కోట్ల ప్రయోజనం చేకూరుతుందన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లుగా భావించి ప్రభుత్వం ముందుకు వెళ్లుతున్నదని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉపాధిహామీ పథకం ద్వారా పెద్దఎత్తున నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు.

సమావేశంలో ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి),మాజీ శాసన సభ్యులు గంటా మురళి, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్, జనసేన ఇన్ చార్జి మేకా ఈశ్వరయ్య,తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరపాల వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు గుత్తా పెదబాబు, పలువురు మాజీ జెడ్పిటిసిలు, యంపిపిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తరలిరండి

(1వ పేజీ తరువాయి)

మధు తెలిపారు. చాలా కాలంగా పేదల స్వాధీనంలో గల సాగుభూములకు పట్టాల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర అధిక ధరలను నిరసిస్తూ సెప్టెంబరు ఒకటి నుండి ఆరో తేదీ వరకు అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని మధు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జట్టు లేబర్ యూనియన్ అధ్యక్షులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కుంద్రపు రాంబాబు, సిపిఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ జిల్లా సమితి సభ్యులు కాళ్ల అప్పల నాయుడు, ఆర్.రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రక్షాళన

(1వ పేజీ తరువాయి)

ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.మినీ మండలాలు, మినీ మున్సిపాలిటీలుగా సేవలు అందించేలా సచివాలయాలను తీర్చిదిద్దాలని చూస్తోంది. తద్వారా మానవ వనరులు వృథా కాకుండా ప్రజలకు విస్తృత సేవలు అందించే అవకాశం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రక్రియ త్వరలో కొలిక్కి రానున్నట్లు తెలుస్తోంది.

సగం మంది ఉద్యోగులు మాతృ శాఖలకు

గ్రామాలలో ఏఎన్‌ఎం, వీఆర్వో, డిజిటల్ అసిస్టెంట్లు, సంక్షేమ కార్యదర్శి, మహిళా సంరక్షణ కార్యదర్శులను ఉంచి మిగిలిన వారిని మాతృ సంస్థలకు అప్పగించేందుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు సమాచారం. వారిలో ఒకరిని డిడిఓ గా నియమిస్తారు. మిగిలిన ఉద్యోగులందరినీ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖకు అప్పగించనున్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ సర్వేయర్లు,పశు సంవర్ధక సహాయకులు తదితర గ్రామ పోస్టులను రద్దుచేసి క్లస్టర్ విధానంలో మాతృశాఖ ఆధీనంలో ప్రణాళికలు రూపొందిస్తు న్నట్లు తెలియ వచ్చింది.

2019లోని చంద్రబాబు కలెక్టర్ వ్యవస్థను తీసుకురావాలని ప్రయత్నాలు చేశారు. ఆ సమయంలో సాధ్యపడలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రతి ఐదు వేల మంది జనాభాకు ఒక క్లస్టర్ ను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు అన్ని రకాల సేవలను అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఈవిఎం, వివిప్యాట్ గోదాము తనిఖీ

విశాలాంధ్ర-ఏలూరు: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు(ఈవిఎం, వివిప్యాట్) భద్రతపై ఏలూరు కలెక్టరేట్ వద్ద వున్న ఈవిఎం, వివిప్యాట్ గోదామును ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం డిప్యూటీ ఎలెక్టోర్ అధికారి (వెలగపూడి) కె. విశ్వేశ్వరరావు, కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో ఈవిఎం, వివిప్యాట్‌ల రక్షణ, భద్రతను పరిశీలించారు. సిసి కెమెరాల పనితీరు,లాగ్ బుక్ ను గోదాము లాక్ ను పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్ఓ డి. పుష్పమణి, ఎన్నికల సూపరింటెండెంట్ రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టి నరసాపురం ఎస్ఐగా జయబాబు

విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురం ఎస్ఐగా ఎం. జయబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎస్సైగా పని చేసిన డి.దుర్గామహేశ్వర రావు బుట్టాయగూడెం బదిలీపై వెళ్లగా తడికలపూడిలో పని చేసిన జయ బాబు బదిలీపై టి నరసాపురం వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెడతా మన్నారు. ప్రజల ఫిర్యాదులు పరిష్కారానికి కృషి చేస్తానని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

ట్రిబుల్ ఐటీ విద్యార్థుల మానవహారం

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్లకు చెందిన ట్రిబుల్ ఐటీ విద్యార్థులు, ఎన్‌సిసి విద్యార్థులు కొన్ని రోజుల క్రితం కలకత్తాలో జూనియర్ వైద్య విద్యార్థినికి జరిగిన దురాగతానికి సంఘీభావంగా శనివారం మధ్యాహ్నం ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ నుండి నూజివీడు పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో మానవహారం గా నిలబడి దోషులను కఠినంగా శిక్షించాలని ఇకముందు ఇటువంటి దురాగతాలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు క్యాంపస్ నిర్దేశకులు ఆచార్య ఎం. చంద్రశేఖర్ పరిపాలన అధికారి డాక్టర్ బి. లక్ష్మణ రావు, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఇతర అధ్యాపకులు, క్యాంపస్ ఎస్సై రాంబాబు పాల్గొన్నారు.

హెచ్ఐవి పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-నూజివీడుటౌన్ : ఎయిడ్స్ హెచ్ఐవి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ఎయిడ్స్ హెచ్ఐవి నియంత్రణ మండలి ఆదేశం మేరకు స్నేహ రైడ్స్ ఆధ్వర్యంలో శనివారం పట్టణములోని ఎన్టీఆర్ కాలనీలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు: న్యాయ సేవాధికార సంస్థ భవనంలో శనివారం అదనపు జిల్లా జడ్జీలు, సీనియర్ జడ్జీలు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఏలూరు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ప్రభుత్వ న్యాయవాదులు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, జిల్లా కారాగార సూపరింటెండెంట్, ఏలూరు భార్ అసోసియేషన్ ప్రెసిడెంటులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఏలూరు డివిజన్ కి సంబంధించిన కేసులను త్వరితగతిన విచారించడానికి, మెరుగైన సేవలను త్వరితగతిన అందించడానికి సెప్టెంబరు, 14న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, వాహన ప్రమాద బీమా కేసులు, చిట్‌ఫండ్ కేసులు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులను రాజీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రెండవ అదనపు జిల్లా జడ్జి పి. మంగకుమారి, ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి ఎం.సునీల్ కుమార్, ఇతర న్యాయమూర్తులు, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, పి.పి. కోనే సీతారాం, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ లక్ష్మణ నాయక్, ప్రభుత్వ న్యాయవాది బి.జె.రెడ్డి, జిల్లా కారాగార సూపరింటెండెంట్ ఆర్.వి. స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం

విశాలాంధ్ర – గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం శనివారం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. కళాశాల ఆవరణలో బోటనీ గార్డెన్ ప్రక్కన120 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, డాక్టర్ సిహెచ్ చైతన్య, బి. శ్రీనివాసరావు, డాక్టర్ జి. వెంకట్రావు, డాక్టర్ టి.అక్కిరాజు డాక్టర్ కె. స్వరూపరాణి, అధ్యాపక బృందం, పలు విభాగాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళల రక్షణకు పటిష్ట చట్టాలు రూపొందించాలి

విశాలాంధ్ర – బుట్టాయగూడెం: మానవ మృగాల చేతిలో బలవుతున్న మహిళలను రక్షించడానికి పటిష్టమైన చట్టాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ సీపీఐ పోలవరం నియోజవర్గ కార్యదర్శి కారం దారయ్య ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ మేరకు స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టేందుకు అవగాహనా సదస్సులు, డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. దేశంలో మహిళలపై వరస అఘాయత్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అకృత్యాలకు, హత్యలకు పాల్పడకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చట్టం తీసుకువచ్చి దాడులను నియంత్రించాలని కోరారు. మహిళలకు రక్షణ కల్పిస్తూ 2022లో తీసుకు వచ్చిన బిల్లు నేటికీ అమలుకు నోచుకోకపోవడం దారుణం అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, తప్పు చేసిన వారికి కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే దుర్మార్గులు భయపడతారన్నారు. ఉన్నతాధికారులతో పాటు శాసనసభ, పార్లమెంటు, శాసన మండలి రాజ్యసభ సభ్యులు ఇతర మేధావులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులతో కూడిన ప్రత్యేక చట్టం చేసి, లైంగిక నేరాల నియంత్రణకు సమిష్టిగా పర్యవేక్షణ చేసే ఒక వ్యవస్థను ప్రభుత్వం తేవాలని ఆమె తెలిపారు.కోల్‌కతాలో కామాంధుల చేతిలో బలైన ట్రైనీ డాక్టర్ ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తుల చేత విచారణ జరిపించి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో తెల్లం వీరమ్మ, గుండి నాగరత్నం, మడకం జగదాంబ, తామ అన్నపూర్ణ,కె సూర్యచంద్రం, మడకం దుర్గారావు,బి. గంగరాజు,కారం వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యూత్ ఫెస్టివల్ 2024 – మారథాన్

విశాలాంధ్ర-ఏలూరు: నాకో మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లాలో యువతలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు యూత్ ఫెస్టివల్ కార్యక్రమంను శనివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. శర్మిష్ట ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ యూత్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు , ట్రాన్స్‌జెండర్లకు ఉదయము గం. 7లకు 5 కిలోమీటర్ల మారథాన్ కార్యక్రమం జిల్లా కలక్టరు కార్యాలయంవద్ద నిర్వహించారు. ఈ 5 కిలోమీటర్ల మారథాన్ రెడ్ రన్‌లో విజేతలు పురుషుల విభాగంలో ప్రథమ బహుమతి బి. మోహన రావు, సి. ఆర్. రెడ్డి కాలేజీ, ద్వితీయ బహుమతి డి. గంగరాజు, ప్రభుత్వ వ్యాయామ కళాశాల, మహిళల విభాగంలో వి. గంగ భవానీ, ప్రభుత్వ వ్యాయామ కళాశాల, ద్వితీయ బహుమతి జి. భార్గవి,ప్రభుత్వ వ్యాయామ కళాశాల, ట్రాన్స్ జెండర్లకు విభాగంలో ప్రథమ బహుమతి ఎమ్. సింధు పూజ, ద్వితీయ బహుమతి జి. అప్సర విజేతలుగా నిలిచారు.వీరికి ప్రథమ బహుమతి రూ.7వేలు ద్వితీయ బహుమతి రూ. 4వేలు ఇవ్వడముతో పాటు సెప్టెంబర్ నెలలో నిర్వహించు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు పంపనున్నారు. ఈ యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగముగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలు 8, 9వ తరగతి చదువుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు శనివారం ఉదయం గం.11లకు సమావేశ మందిరం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో విజేతలు ప్రథమ బహుమతి ఏ. బ్లెస్సి వీణ, జెడ్పిహెచ్ ఎస్ సత్రంపాడు, ద్వితీయ బహుమతి ఆర్. పావని, డా. బి. ఆర్. అంబేద్కర్ గురుకులం, వట్లూరు, ఈ కీర్తన, జెడ్పిహెచ్ఎస్ సత్రంపాడు గెలుపొందారు. వీరికి కూడా ప్రథమ బహుమతి రూ.7వేలు ద్వితీయ బహుమతి రూ. 4వేలు ఇవ్వడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడము జరుగుతుందని జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టి. బి అధికారి డా. ఎం. నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి, పి. బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, ఏ. హరినాథ్ కుమార్, జిల్లా సూపర్వైసర్, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, వ్యాయామ ఉపాధ్యాయులు పద్మ, రమేష్, గవ్వ శ్రీనివాస్, ఎమ్. ఎన్. శ్రీనివాస్, ప్రసాద, ఎమ్. జి. నాయుడు, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు.

పల్లెర్లమూడిలో పోలీసుల పల్లె నిద్ర

విశాలాంధ్ర -నూజివీడు :జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి నూజివీడు రూరల్ సీఐ కె.రామకృష్ణ, నూజివీడు రూరల్ ఎస్సై మల్లికార్జున రెడ్డి ఇతర శాఖల అధికారులతో కలిసి నూజివీడు మండలం పల్లెర ముడి గ్రామంలో పల్లె నిద్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు గ్రామస్తులతో సమావేశమయ్యారు. సాంకేతికత అభివృద్ధి చెందిన నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించే క్రమంలో కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజల అవగాహన లోపం వలన అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఎటువంటి మెసేజ్‌ను బ్యాంకులో నుండి మనకు పంపరు అని ముందుగా గ్రహించాలని, అతి పెద్ద కంపెనీలు నిర్వహించిన డ్రాలో మీకు బహుమతి వచ్చినట్లు దానిని పొందాలంటే మీ బ్యాంక్ అకౌంట్ లేదా మీకు సంబంధించిన ఓటీపీ వస్తుంది దాన్ని తెలియజేస్తే మీకు పెద్ద బహుమతి వస్తుందని ఆశ చూపించి పంపించే మెసేజ్లు పట్ల ఆకర్షితులైతే మీ బ్యాంక్ లో ఉన్నటువంటి డబ్బులు మరియు మీ విలువైనటువంటి సమాచారం అంతా కూడా సైబర్ నేరగాళ్లు తస్కరిస్తారని వివరించారు.అటువంటి మెసేజ్లకు యాప్ లకు స్పందించవద్దని ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే సైబర్ నేరాలు అన్వేషించే 1930కు తెలియచేయాలని వెంటనే వారు మీకు సహాయ సహకారాలు అందిస్తారని అధికారులు తెలియజేశారు.

బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చిన కె.రామ చంద్రారెడ్డి శనివారం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భీమవరం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్‌కు ఎమ్మెల్యే సూచించారు. తొలుత మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.రామ చంద్రారెడ్డికి మున్సిపల్ కార్యాలయంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు

విశాలాంధ్ర – గణపవరం : గణపవరం శ్రీ చింతలపాటి బాపిరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోటని సబ్జెక్ట్ మరియు ఒకేషనల్ ఎం పి హెచ్ డబ్ల్యూ (మహిళ) కోర్సును భోదించడానికి ఈ రెండు సబ్జెక్టులకు అతిథి అధ్యాపకులతో భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ శనివారం తెలిపారు.అభ్యర్థులు బోటనీ పోస్టుకు ఎమ్ఎస్సీ (బోటని), ఒకేషనల్ ఎంపిహెచ్ డబ్ల్యూ పోస్టుకి బిఎస్సీ నర్సింగ్ లేదా ఎమ్ఎస్సీ నర్సింగ్ లో 50% మార్కులు పొంది ఉండాలని, అభ్యర్థులు ఈనెల 27వ తేదీ సాయంత్రం 4 గంటల లోపుగా ఆసక్తి గల అభ్యర్థులు విద్యా హారతలు ధ్రువీకరణ పత్రాలతో కూడిన దరఖాస్తులను కళాశాల ఆఫీస్‌లో అందజేయాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు.

కొయ్యలగూడెం ఎస్ఐగా చంద్రశేఖర్

విశాలాంధ్ర – కొయ్యలగూడెం : కొయ్యలగూడెం నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా వి.చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. సామాన్య బదిలీలలో భాగంగా జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై కొయ్యలగూడెం రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమే ప్రధాన లక్ష్యమని, ఆయన తెలిపారు.

సచివాలయాల ద్వారా చేరువలోకి పరిపాలన

విశాలాంధ్ర – తాడేపల్లిగూడెం : ప్రతి చిన్న పనికి మున్సిపల్ ఆఫీస్ వరకు వెళ్లకుండా ప్రతి వార్డులోనూ సచివాలయం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని 25వ వార్డులో 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్‌తో పాటు అధికారులు వార్డు లోని కూటమి నేతల సహకారంతో చక్కటి భవనాన్ని నిర్మించారని ఇక్కడ పూర్తిస్థాయి సిబ్బందితో ప్రజా అవసరాలను తీర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. వార్డులోని నేతలు తమ సొంత పనిలా చాలా వేగంగా నాణ్యవంతమైన భవనాన్ని నిర్మించాలని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈతకోట తాతాజీ, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన జేసీ

భోజనశాలలోని ఆహార పదార్ధాల నాణ్యత తనిఖీ

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం:బుట్టాయిగూడెం మండలం లోని బూసరాజుపల్లి గ్రామంలో వున్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను శనివారం జాయింట్ కలెక్టర్, ఇన్ చార్జి ఐటిడిఎ పివో పి. ధాత్రిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనశాలను పరిశీలించి అక్కడవున్న ఆహార పదార్ధాల నాణ్యతను పరిశీలించారు. వైరల్ ఫీవర్లతో బాధపడుతున్న విద్యార్థులను కలిసి వారికి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వ్యాధినిబట్టి అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని డాక్టర్లను ఆదేశించారు. త్రాగునీరు స్వచ్ఛంగా ఉండేలాగా ఎప్పటికప్పుడు ప్రిన్సిపాల్ పర్యవేక్షిం చాలని ఆదేశిం చారు. గురుకుల పాఠశాల ఆవరణచుట్టూ నీటి నిల్వలు లేకుండా చూడాలని, పాఠశాలలో పారిశుధ్యాన్ని మెరుగుగా ఉంచాలని తెలిపారు. డాక్టర్లు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్య సేవలపై తరచూ పరిశీలన చేయాలన్నారు. విద్యార్థుల తరగతులకు వెళ్లి విద్యార్థులకు బోధిస్తున్న విద్యాబోధనలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరురిజిష్టర్‌ను, ఆహార నిల్వల స్టాక్ రిజిష్టర్ ను పరిశీలించారు. ఈ తనిఖీలో ఐటిడిఎ డిప్యూటీ డైరెక్టర్, ఎపివో వివిఎస్ నాయుడు, ఇన్ చార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డిప్యూటీ డివైఇఓ ఐటిడిఎ నీలయ్య, బుట్టాయిగూడెం ఇన్ చార్జి తహశీల్దారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి సెల్ఫ్ అసెస్మెంట్ మోడల్ పేపర్ -1 పరీక్షలు

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 27 నుంచి సెల్ఫ్ అసెస్మెంట్ మోడల్ పేపర్ -1 పరీక్షలు జరుగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహం తెలిపారు. ఈనెల 27 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. ప్రింటెడ్ ప్రశ్నాపత్రాలను, ఓ ఎం ఆర్ షీట్లను డిసిఇబి ద్వారా ఎంఈఓ లకు అందజేసి వారి నుంచి పాఠశాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు 1-5 తరగతుల విద్యార్థులకు ఉదయం 10.45 నుండి 11.45 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. 9,10 తరగతులకు ఉదయం 11 గంటల నుంచి 12:00 వరకు, 6,7,8 తరగతులకు మధ్యాహ్నం ఒంటి గంటన్నర నుంచి రెండున్నర గంటల వరకు పరీక్షలు జరుగుతాయి అని తెలిపారు. 1-5 తరగతులకు ఈనెల 27న ఓ ఎస్ ఎస్ సి పరీక్ష, 28న తెలుగు, 30న ఇంగ్లీషు, 31 లెక్కలు, సెప్టెంబర్ ఒకటి న ఈ .వి .ఎస్ పరీక్షలు జరుగుతాయి.

6-10 తరగతులకు 27న ఓ ఎస్ ఎస్ సి పరీక్ష, 28న తెలుగు, 30 న హిందీ,31 ఇంగ్లీష్, సెప్టెంబర్ 2న లెక్కలు, 3న సైన్సు, 4న సోషల్ పరీక్షలు జరుగుతాయి. జిల్లాలోని 34 సీబీఎస్ఈ స్కూళ్లలోని టెన్త్ విద్యార్థులకు ట్యాబ్ బేస్డ్ అసెస్మెంట్ పరీక్ష జరిగిందని ఆయన తెలిపారు ఈ కారణంగా ఈ దఫా వీరికి సెల్ఫ్ అసెస్మెంట్ మోడల్ పేపర్ వన్ పరీక్షలు ఉండవు అని డీఈఓ అబ్రహం తెలిపారు.

కొత్త చట్టాలను రద్దు చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్రజల హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే కొత్త చట్టాలను ఉపసంహరించుకోవాలని ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన సివిల్, క్రిమినల్ చట్టాలను నిలుపు చేయాలని తహశీల్ధార్ కార్యాలయం వద్ద ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక సెక్షన్లు తొలగించాలని బ్రిటిషు కాలంనాటి నేర చట్టాల స్థానంలో తీసు కొచ్చినా కొత్త నేర చట్టాలు ప్రజల హక్కులు హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. కొత్త చట్టలతో పోలిస్తే బ్రిటిష్ కాలం నాటి చట్టలే మెరుగ్గా ఉన్నాయని ప్రజా హక్కులను కాలరాయొద్దని చెల్ల బోయిన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ రవికుమార్ కు అందచేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.న్యూటన్, ఐఎఎల్ నాయకులు వై.వి. ఆనంద్, పాల రాఘవేంద్రరావు, రామకృష్ణ వీర వల్లి బాబుజ్జి, సూరిబాబు ఎల్. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లా ప్రజలకు ఆరోగ్యం, స్వచ్ఛమైన త్రాగునీరు అందించే లక్ష్యంతో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రజల ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో నవజాత శిశు మరణాలు (0-28 రోజులు వయస్సు లోపు కలిగిన శిశువులు) గత నాలుగు నెలల్లో 26 మంది చనిపోవడం చాలా బాధాకరం అన్నారు. శిశువులు పుట్టిన దగ్గర నుండి వైద్యులు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలన్నారు. నవజాత శిశు మరణాలు గణనీయంగా తగ్గాలని సూచించారు.గత నాలుగు నెలల్లో మాతృ మరణాలు-2, శిశు మరణాలు-6 జరిగా యని, మాతృ, శిశు మరణాలు ఎట్టి పరిస్థితుల్లో జరగడానికి వీల్లేదు అన్నారు. సంబంధిత వైద్యులు, సిబ్బంది స్త్రీ గర్భం దాల్చిన నాటి నుండి, ప్రసవం అయ్యే వరకు మాత-శిశు సంరక్షణకు ఖచ్చితమైన సమయంలో అన్ని పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలన్నారు. ఇటీవల ఆలమూరు పీఎస్సీ పరిధిలో ఎక్కువ జ్వరం కేసులు నమోదు అవుతున్నాయని, ఇంటింటా ఫీవర్ సర్వే పక్కాగా నిర్వహించాలన్నారు.

ఎస్‌కేఎస్‌డిలో అంతరిక్ష దినోత్సవం

విశాలాంధ్ర-తణుకు: స్థానిక ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాల (యుజీ, పీజీ అటానమస్) నందు జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ సి సి, భౌతిక శాస్త్రం విభాగం వారు నిర్వహించిన జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలలో ప్రిన్సిపల్ యు ఎల్ సుందరి భాయ్, భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు టి.రూపవల్లి, కె. వెంకటలక్ష్మి పాల్గొని మాట్లాడారు. మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారని, గత సంవత్సరం చంద్రయాన్ 3 మిషన్ చంద్రుని ఉపరితలంపై విక్రంల్యాండర్ ను సురక్షితమైన మృదువైన ల్యాండింగ్ ను సాధించిందన్నారు. మొట్టమొదటి చంద్రయాన్-1 అక్టోబర్ 2008లో చంద్రుడి మీద నీటి పరిశోధనాలు కోసం, చంద్రయాన్ -2 చంద్రుని నిపుతనంపై నీటి పరిశోధనకు మృదువైన ల్యాండింగ్ పరిశోధనల కోసం జులై 2019న చంద్రుని మీదకు పంపినట్టు తెలిపారు. కొన్ని కారణాల వల్ల విజయవంతం కాకపోవడం వలన చంద్రయాన్-3 మిషన్ చంద్రుని పుతలంపై విక్రమ్ ల్యాండర్ ను సురక్షితమైన, మృదువైన ల్యాండింగ్ ని సాధించిందని తెలిపారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన కర్టెన్ రైజర్ విలేకరుల సమావేశంలో అంతరిక్ష శాఖ సహాయం మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ఇది మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం, ఇది వేడుకల రోజు మాత్రమే కాదు, ప్రతిబింబం, ఆత్మ పరిశీలన, చార్జింగ్ రోజు కూడా అని వెల్లడించారు. కేవలం గత విజయానికి సంబంధించిన వేడుక మాత్రమే కాదు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిని నిచ్చే క్షణం కూడా, మన ప్రపంచాన్ని రూపొందించడంలో అంతరిక్ష శాస్త్రం సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ సి సి క్యాడేట్స్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ ఉద్యోగులు మెరుగైన సేవలు అందించాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-భీమవరం: రెవెన్యూ ఉద్యోగులు ప్రజలకు మేలైన సేవలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.

శనివారం కలెక్టర్ కార్యాలయం మీకోసం సమావేశ మందిరంలో జిల్లాలోని తహసిల్దార్లు, డిటిలు, సర్వేయర్ లు, వివిధ శాఖల రెవిన్యూ అధికారులతో పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులు, స్వచ్ఛ ఆఫీస్ రికార్డ్స్, కుల ధ్రువీకరణ పత్రాలు, అసైన్డ్ ల్యాండ్స్, పట్టాలాండ్స్ ఓల్డ్ ల్యాండ్స్, ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ళు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మీకోసం పి జి ఆర్ ఎస్ లో అందిన ఫిర్యాదులను నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం మీకోసం ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా చదవడం, అర్జీదారుడు ఫిర్యాదును అందజేసే టైం సమయంలో చెప్పే విషయాలను శ్రద్ధగా వినడం చేయాలన్నారు. అవసరమైతే అర్జీదారులను పిలిపించుకుని ఎన్ని రోజుల్లో, ఏ విధంగా సమస్యను పరిష్క రించడానికి వీలవుతుందో కూడా తెలియజేయాలన్నారు.స్వచ్ఛ ఆఫీస్ రికార్డ్స్ మెయింటినెన్స్ బాగా ఉండాలన్నారు. రికార్డు రూముల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా అన్ని విధాలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో మచ్చుకు కొన్ని పరిశీలించి పూర్తి రికార్డులను సిద్ధంచేసి ఈనెల 28 లోపుగా సమర్పించాలన్నారు.ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే సవరణకు జాబితాను పంపాలన్నారు. అసైన్డ్ ల్యాండ్స్, డి నమూనా పట్టా ల్యాండ్స్, ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ గురించి చర్చించారు. జిల్లాలో ప్రభుత్వ భూములను మండలాలు వారిగా గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.రీ సర్వేలో జాయింట్ ఎల్ పి ఎం లు ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అన్నారు.ఎస్ ఎస్ ఆర్ 2025 డోర్ టు డోర్ వెరిఫికేషను గడువు లోగా పూర్తి చేయాలని ఆయన అన్నారు.బి ఎల్ ఓ లు ఖాళీ ఉన్నచోట గ్రామ సర్వేలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలుకు సంబంధించిన దరఖాస్తులను హెచ్వోడిల ద్వారా సంబంధిత మండల తహసీల్దారులు స్వీకరించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం దాన్ని కొనుగోళ్ళు, చేయవలసిన ఏర్పాట్లపై సివిల్ సప్లై అధికారులతో చర్చిస్తూ, తహసీల్దారులు కూడా ఈ విషయమై దృష్టి సారించాలని సూచించారు. కోర్టు కేసులను తాహసిల్దార్ లు ప్రత్యేక దృష్టి సాధించాలని, ఈ పనిని క్రింది స్థాయి సిబ్బందికి అప్పగించవద్దని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూట్ కలెక్టర్, తాడేపల్లిగూడెం ఇంచార్జ్ ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి, నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సి.హెచ్ రవి కుమార్, మండల తహసిల్దార్లు, డిటిలు, సర్వేర్లు, సివిల్ సప్లై , ల్యాండ్ అండ్ రిజిస్ట్రేషన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

30న జిల్లా పరిషత్ సమావేశం

విశాలాంధ్ర - ఏలూరు : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం గం. 2.30ల నుండి ఏలూరులోని జిల్లాప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరుగు తుందని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. ఎస్.ఎస్. సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో నూతనంగా ఎన్నికైన గౌరవ లోక్ సభ సభ్యులు, శాసనసభ సభ్యులను స్థాయి సంఘాల ఎన్నిక, జిల్లా అధికారులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించనున్నట్లు తెలిపారు.

అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - దేవరపల్లి: అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజా ప్రతినిధులకు సహక రిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు . దేవరపల్లి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు కేవీకే దుర్గారావు అధ్య క్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ అమలులో అధికా రులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తేనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. అధికారులు పారదర్శకతతో వ్యవహరించి నిష్పక్షపాతంగా వ్యవ హరించాలని వెంకటరాజు సూచించారు. స్థానిక సమస్యలు అధికారులే పరిష్కరించాలని సాధ్యం కాకపోతే తన దృష్టికి తీసుకొని వస్తే జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి అధి కారులతో సంప్రదించి పరిష్కరి స్తానని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరిం చారు. అనేక ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురి అవుతున్న లక్ష్మీపురం పల్లంట్ల కురుకూరు శాసనపూడి రోడ్లకు నిధులు మంజూరు చేయటానికి కృషి చేస్తారని తెలి పారు. ఇదేవిధంగా త్యాజంపూడి ఎర్నగూడెం రోడ్డు కు కూడా మోక్షం కల్పించడానికి నిధులు సమకూర్చానని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే చికిత్స కోసం వెళ్లాలంటే విజయవాడ రాజ మండ్రి వెళ్ళవలసి వస్తుందని ఆయన అన్నారు . దీని పరిష్కారం కోసం హైవేలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకవందని వెంకటరాజు తెలిపారు. దేవరపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి చెరువును అభివృద్ధి చేయ డానికి ముఖ్యంగా రివిట్మెంట్ వేయటానికి మూడు కోట్లతో ప్రతిపాదన తయారు చేశామని నిధులు మంజూరు చేసిన తర్వాత నిర్మాణ పనులు చేపడు తున్నట్లు ఎమ్మెల్యే మద్దిపాడు తెలిపారు గతంలో ప్రారంభించిన పనులు మధ్యలో నిలిచిపోతే ఆ పనులు వెంటనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు నివాసయోగ్యం కాని ప్రాంతాలలో ఇండ్ల నిర్మాణం చేపట్టబోమని ఆయన స్పష్టం చేశారు ఇకనుండి లబ్ధిదారులకు రెండు నుండి మూడు సెంట్లు స్థలం ఇవ్వటం జరుగుతుందని తెలిపారు దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ దేవరపల్లి గ్రామంలో విద్యుత్తు సమస్య ట్రాన్స్ఫార్మర్ల సమస్య ఉందని ముఖ్యంగా ఏబీసీచ్చులు ఏర్పాటు చేయా లని అన్నారు. ఈనెల 27వ తేదీన పంచాయతీ సర్పం చులు కార్యదర్శులు గ్రామాలలో వ్యాధులు రాకుం డా నివారణ చేపట్టాలని దీనికి ఎంపీడీవో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కృష్ణ పాలెం సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి తమ గ్రామపంచా యతీకి ఎటు వంటి నిధులు మంజూరు కాలేదని పంచాయతీ సొంత నిధులతోనే ఎప్పటి వరకు పనులు చేస్తు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధంగా త్యాజంపూడి ఎంపీటీసీ కాళ్ల వెంకటరత్నం మాట్లాడుతూ తమ గ్రామంలో మంచినీటి వాటర్ ట్యాంకు శిధిలావస్థకు చేరుకుందని దీని వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందని దీని స్థానే కొత్త ట్యాంకు నిర్మించాలని కోరారు మండల పరిషత్ సమావేశానికి ప్రథమంగా పోస్తున్న ఎమ్మెల్యే మద్ది పాటి వెంకటరాజుకు ఎంపీపీ కేవీకే దుర్గారావు ఎంపీడీవో ప్రభాకరరావు తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి జడ్పిటిసి పొట్టి స్వర్ణలత వైస్ ఎంపీపీ సాది సుబ్బా రావు ఎంపీటీసీలు స్వాగతం పలికారు ఈ కార్యక్ర మంలో మండలాధికారులు, సర్పంచులు ఎంపీ టీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - తాళ్లపూడి : నాయకులు అధికారులు పరస్పర సహకారంతో పని చేస్తే ప్రజలకు అవసరమైన రీతిలో గ్రామాలభివృద్ధి కి అవకాశం ఉంటుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వ రరావు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి గ్రామ సభల ద్వారా అవసరాలను తెలుసుకుని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని దృక్పథంతో ప్రధాని మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో గ్రామ సభలు నిర్వహించారు. మండలంలోని తాళ్లపూడి, అన్నదేవరపేట గ్రామ సభలకు ఆయన హాజరయ్యారు. తాళ్లపూడి సర్పంచ్ నక్కా అనురాధ, అన్నదేవరపేట సర్పంచ్ ఎలిపే సుధారాణి ల అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి. టీడీపీ, బిజెపి మండల నాయకులు నామన పరమేశ్వరరావు, ఇందు గుల రామకృష్ణ, జనసేన పట్టణ అధ్యక్షులు ఐతం మణికంఠ, అన్న దేవరపేటలో నాయకులు కోటారు వెంకట్రావు, కాకర్ల సత్యేంద్ర, ఎలుగుబంటి బాలకృష్ణ, చెపురి బంగార్రాజు, అధికారులు ఎంపిడివో రమణ, డి.టి భారతి, పంచాయతీ కార్యదర్శి ఆశా అలేఖ్య, కె.వీరన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర - చాగల్లు: తూర్పు గోదావరి జిల్లా చాగల్లు మండలం నెలటూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని పౌర సరఫరాలు మార్కెటింగ్, రెవెన్యు అధి కారులతో కలిసి జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియలో భాగంగా ముందస్తుగా జిల్లాలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, అనుబంధ పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలని, రికార్డుల నిర్వహణలో చాలా కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. గత సీజన్లో రైతుల నుంచి ధాన్యం సేకరణ సంబంధించిన లావాదేవీలకు సంబంధించిన రికార్డుల పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్న ఆదేశాల మేరకు ఇప్పటి నుంచి యంత్రాంగం అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తూకం, తేమ శాతం, గన్ని బ్యాగులు, అనుబంధ రికార్డులు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ తో పాటు వారి సిబ్బంది,చాగల్లు తాహాసిల్దార్ మెరికమ్మ, ఆర్ ఎస్ కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జలదిగ్బంధంలో టిడ్కో ఇళ్లు

విశాలాంధ్ర - అమలాపురం : అమలా పురం పురపాలక సంఘం పరిధిలో పట్టణ వాసులకు అల్లవరం మండలం బోడసకుర్రు- దేవర్లంకలో టిడ్కో సంస్థ ద్వారా భవనాలు నిర్మించి లబ్ధి దారులకు అందచేశారు. సుమారు 500 కుటుంబాలకు పైగా నివాసం వుంటు న్నారు. ప్రధానంగా శనివారం కురిసిన భారీ వర్షాలకు రోడ్లు జలమయ్యాయి. డ్రైనేజీ సదుపా యం లేక, ఇంట్లో వాడకం నీరు, వర్షం నీరు కలిసి బురదగా మారింది. ఇంటి ముందు నీరు ఎక్కువ ఉండడంతో ప్రజలు బయటకు వచ్చే అవకాశం లేక ఇబ్బందులకు గురి అయ్యారు. దీనిపై అధికారులు స్పందించి, డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలనీ స్థానికులు కోరుతున్నారు.

కోలాహలంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - పిఠా పురం : శ్రీకృష్ణ జన్మాష్టమి రెండు రోజులు ముందే వచ్చింది. స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో శనివారం శ్రీకృష్ణ జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో పాఠశాలకు వచ్చారు. ఆటపాటలతో అల రించారు. కృష్ణుడు వేషధారణలో వున్న చిన్నా రులు ఉట్టి కొడితే గోపికల వేషధారణలో చిన్నారులు కడవలతో నృత్యం చేసి అబ్బుర పరిచారు. పిల్లల ఆటపాటలతో పాఠశాల ఆవరణ కోలాహలంగా మారి, బృందావనాన్ని తలపించింది. ఈ వేడుకల్లో టీచర్లు ఉపాధ్యాయులు సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మంగేష్, ప్రీ ప్రైమరీ ఇన్ఛార్జి ఎన్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు, వివిధ విభాగాల ఇన్ ఛార్జులు పాల్గొన్నారు.

ర్యాగింగ్, గంజాయికి యువత దూరంగా వుండాలి

విశాలాంధ్ర - అమలా పురం : అమలాపురం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశా లలో శనివారం న్యాయ విజ్ఞాన సద స్సు జరిగింది. ఈ సందర్భంగా అమలా పురం జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి వి గౌరీశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్, గంజాయి, వంటి మత్తు పదార్థాలకి దూరంగా విద్యార్థులు మెల గాలని అన్నారు. భారత న్యాయవ్యవస్థకు సంబంధించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. అలాగే ఇటీవల కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులను. ఉద్యోగాలు సంపాదించిన యువతను ఆయన అభినందించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల కరస్పాండెంట్ కెవి నరసింహారావు. ప్రిన్సిపాల్ కే మనో హర్, ఏవో కరాటం ప్రవీణ్, వై వరప్రసాద్, కే శ్రావణ్ దిలీప్, బి శ్రీనివాస్, సూర్య కుమారి, హేమ విజిత, జాన్ పాల్, సంసోన్, శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, న్యాయవాదులు భాస్కర శాస్త్రి, డివిఎస్ బాబి పాల్గొన్నారు.

ముంపులో ప్రభుత్వ కార్యాలయాలు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు నియోజకవర్గం వ్యాప్తం గా శనివారం ఉదయం నుండి భారీ వర్షం కురిసింది. వర్షానికి పలు కాలనీలు, రహదారుల జల మయం అయ్యాయి. మండల కేంద్రం రాజోలులో భారీ వర్షా నికి ప్రభుత్వ కార్యాలయాలు ముంపునకు గురయ్యాయి. రాజో లు ఎంఈఓ కార్యా లయం, ట్రెజరీ, సీఐ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం చుట్టూ ముంపునీరు చేరింది. దీంతో వివిధ పనుల మీద కార్యాలయానికి వెళ్లే ప్రజలు ముంపునీటిలో నడుచుకుని వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాజోలు గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో తరచూ గ్రామంలో రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు ముంపుకు గురవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని స్థానిక ప్రజలు అం టున్నారు. తాటిపాక సెంటర్లో పంట కాలువ పొంగి ముంపునీరు జాతీయ రహదారిపై ప్రవహించడంతో ప్రయాణికులు, వాహన దారులు ఇబ్బం దులు పడ్డారు. రాజోలు, తాటిపాక సర్పంచ్లు రేవు జ్యోతి, కోటపల్లి రత్న మాల చొరవతో ముంపు నీరు తొలగించే పనులు చేపట్టారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - అనపర్తి : సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అప్పుడే ఇటువంటి నేరాలను అరికట్టవచ్చుని సిఐ శివకృష్ణ అన్నారు. శనివారం స్థానిక ఎం ఎన్ ఆర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై సిఐ శివ కృష్ణ, ఎస్ఐ శ్రీను నాయక్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీను నాయక్ మాట్లా డుతూ ఆన్లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మ రాదని, తెలియని మెసేజ్ లపై క్లిక్ చేయరాదని తెలిపారు.ఇంకా పలు సైబర్ నేరాలపై విద్యార్థులకు సిఐ, ఎస్ఐ క్షుణంగా వివరించారు.

జనసేనలో చేరిన దొడ్డవరం సర్పంచ్

విశాలాంధ్ర - పి గన్నవరం : కూటమి ప్రభుత్వము చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితులై బి దొడ్డవరం సర్పంచ్ చెల్లి బోయిన రామ శివ సుబ్రహ్మణ్యం పి గన్నవరంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో శనివారం జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆయనకు శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం సర్పంచ్ సుబ్రహ్మణ్యం వైసిపి పార్టీకి రాజీనామా చేశారు. ఈ కార్యక్రమంలో పాశర్లపూడిలంక సర్పంచి తెలగారెడ్డి సూర్య ప్రకాశ రావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వ రరావు, జనసేన నాయకులు, మహిపాల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

కిరాణా దుకాణంలో పురుగుల మందుల అమ్మకాలు

తనిఖీ చేసిన ఏఓ

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని కాండ్రేగులలో అనుమతులు లేకుండా పురుగు మందులు, ఎరువులు అమ్ముతున్నారని వచ్చిన వార్తలపై కిరాణాషాపును మండల వ్యవసాయా ధికారి రెడ్ల శ్రీరామ్ శనివారం తనిఖీ చేశారు. కిరాణా దుకాణంలో అమ్మిన పురుగుల మందుకు గ్రామంలోని ఒక రైతు వంగ తోట దెబ్బతిందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై ఏఓ గ్రామంలోని దుకాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరాణా దుకాణాన్ని తనిఖీ చేస్తే మాకు ఎటువంటి పురుగుల మందులు, ఎరువులు , లభించలేదన్నారు. అక్కడ ఉన్న రైతులను విచారించగా మేము ఎటువంటి కంప్లైంటు చేయలేదని చెప్పార న్నారు. ఇకమీదట ఎవరన్నా రైతులు పురుగుల మందులు, ఎరువులు, విత్త నాలు కొనుగోలు చేయాలంటే లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేసుకోవాలన్నారు. అలాగే ప్రతి కొనుగోలుకు బిల్లు తీసుకోవాలని అయన రైతులకు సూచించారు. పంట నష్టపోయిన రైతుకు గ్రామస్థుల ద్వారా పరి హారం ఇచ్చేందుకు ఒప్పుకోవడంతో ఆ రైతు మిన్నకున్నాడని సమాచారం.

ఎమ్మెల్యే ఫోటోతో పచ్చ బొట్టు వేయించుకున్న వీరాభిమాని

విశాలాంధ్ర - జగ్గంపేట : చేతి పై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఫోటోతో పచ్చబొట్టు వేయించు కున్నాడు ఒక వీరాభిమాని. వివరాల్లోకి వెళ్తే జగ్గంపేటకు చెందిన సుంకర స్వామి స్టిక్కరింగ్ దుకాణాన్ని నిర్వహిస్తూ జీవనం సాగిస్తుంటాడు. అయితే ఇటీవల ఎన్నికల్లో టిడిపి పార్టీ తరపున అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నెహ్రూ ఫోటో ను తన చేతి మీద పచ్చబొట్టు వేయించుకున్నాడు. దీంతో అతన్ని పలువురు అభినందిస్తున్నారు.

ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెం లోని స్థానిక ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో ఆగష్టు 23, 24 తేదీలలో ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్, ఎఐఎంఎస్ (అసోసియేషన్ అఫ్ ఇండియన్ మేనేజ్మెంట్ స్కూల్స్) వారి సంయుక్త ఆధ్వర్యంలో ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం "ఘనంగా ముగిసి నదని కళాశాల డైరెక్టర్ డా ఎన్ సుగుణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సుగుణారెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు ప్రస్తుతం జరుగుతున్న ఆధునిక రంగాల ప్రతి అంశం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంఎస్ఎన్ క్యాంపస్‌కు చెందిన డా ఎం శ్రీరామ రాజు రీసెర్చ్‌ను ఏవిధంగా మొదలు పెట్టడం ద్వారా ఏ విధంగా ఎస్‌పిఎస్ ఎస్‌ను ఉపయోగించే పద్దతులను తెలిపారు. ప్రిన్సిపాల్ డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ అధ్యాపకులు రీసెర్చ్‌ను బాధ్యతగా తీసుకొని చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమానికి కోటక్ మహీంద్రా బ్యాంకు వారు స్పాన్సర్స్‌గా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ విజయ భార్గవి, మానేజ్మెంట్ విభాగాధిపతి ఎం గోవర్ధన్ రెడ్డి, కలసి అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

యోగాతో జ్ఞాపక శక్తి పెంచుకోవచ్చు...

విశాలాంధ్ర - పెరవలి : యోగా చేయడం వలన మంచి ఆరోగ్యంతో పాటు జ్ఞాపక శక్తి పెరుగుతుందని యోగా గురువు కరుటూరి విశ్వనాథం అన్నారు. శనివారం మండలంలోని ముక్కా మల హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల తరగతులు పూర్తయిన తరువాత యోగా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వలన మంచి జ్ఞాపక శక్తి పెరుగుతుందని దానివలన విద్యార్థులకు పరీక్షలలో మంచి మార్కులు సాధించవచ్చునని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

పోతుకుర్రు ఆక్వా కంపెనీలో కార్మికుల శ్రమ దోపిడి

పట్టించుకోని యాజమాన్యం, కార్మిక శాఖ

విశాలాంధ్ర - అమలాపురం : పిల్లల్ని వదిలి సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేస్తున్న కార్మికుల కష్ట నష్టా లను రాబందుల్లా దోచుకు తింటున్న వైనం అయిన విల్లి మండలం పోతుకుర్రు ఆక్వా ఫ్యాక్టరీలో నెల కొంది. మోసాలకు కార్మికుల శ్రమను దోపిడీకి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఈ కంపెనీ వివ రాలకు వెళితే పోతు కుర్రులో ఉన్న కంపెనీలో పని చేయుటకు కోనసీమ నలుమూలల నుండి ప్రతి రోజు అనేకమంది కార్మికులు ఇక్కడే లేబర్‌గా కాం ట్రాక్టు కార్మికులుగా స్థాని క ఎంపీటీసీ భర్త తీసు కువస్తాడు. అనేక అవినీతి ఆరోపణలతో ఉద్యోగ సాగిస్తున్న మాజీ అసిస్టెంట్ ఫుల్ కాంట్రాక్టర్‌గా చేస్తున్న అక్రమాలు అన్నీ ఇన్ని కాదు. ప్రతి కార్మికు డికి కాంట్రాక్టర్‌గా మూడింతలు బొక్కేస్తున్నారు. కార్మికుడికి రోజుకి రూ.430 వేత నం నిబంధనం ఉన్నది. దీనితో పాటు ప్రతి కార్మి కుడికి పిఎఫ్ ఉంది. రోజుకు సుమారు రూ.1000 నిబంధన అమలు కావడం లేదు. లేబర్ కాంట్రా క్టర్‌గా ఉన్న వారికి లైసెన్సులు కూడా లేదు. స్థానికంగా తెలిసిన సమాచారం ప్రకారం ఇరువురు కాం ట్రాక్టర్లు వేత నంతో కక్కుర్తి పడి బాధితులను రూ.400 వేతనం చెల్లించినట్టు, మేము తమకు మిగిలిన రూ.50, 560000 రూపాయలు కూలి వద్ద నుండి వసూలు చేస్తున్నట్టు బహిరంగ చర్చ జరుగుతోంది. కూలీల నుండి ఇరువురు కాంట్రాక్టులు దోచేస్తున్నారు. తిరిగి డబ్బులు పని ఉండేదట బెదిరిం పులకు తిరు గుతుంటే తెలిసి అలాగే ఆటో బాడు లలో మరొక నిజం లోకల్‌గా వచ్చి అందరిని గ్రా మాలు పేర్లు మార్చి ఆటో చార్జీలకు ఇస్తున్నాం. వంద రూపా యలు భారేస్తున్నట్లు తెలిసింది. గతం లో ఎంపీటీసీ భర్త కొంతమంది కార్మికుల వేతనం పంచాయతీ పోలీస్ స్టేషన్ తమకు డౌన్లోడ్ వెళ్లిన అతని తీరు మారలేదు. ఎంపీటీసీ భర్త కూలీల వేతనాలు ఇచ్చి సగం వేతనాలు మింగేస్తున్నట్లు ఆరోపణలు వస్తు న్నాయి. అక్రమాలు చోటు చేసుకున్న కాంట్రాక్ చేస్తున్న దురాగతాలను కంపెనీ యాజమాన్యం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని లేబర్ అధికా రులు రొయ్యల కంపెనీ వారు పట్టించుకోవడం లేదన్నారు. స్పందించకపోవటం అనేక అనుమానా లకు తావిస్తోందని లేబర్ కాంట్రాక్టర్‌ను వెంటనే తొల గించి కొత్త వారిని నియమించి దీనిపై అధికా రులు స్పందించి విచారణ జరిపి వారికి పని భద్రత కల్పించి ఆదుకోవాలని కార్మిక సంఘాలు, నాయ కులు లేబర్ అధికారులు కోరుతున్నారు.

27, 28తేదీల్లో అఖిల భారత కొబ్బరి రైతుల సదస్సు

విశాలాంధ్ర - అమలాపురం : జాతీయ స్థాయిలో కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలపై చర్చించేందుకు అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల వేదికగా జాతీయ కొబ్బరి రైతుల సద స్సు ఏర్పాటు చేస్తున్నట్లు బికె ఎస్ సీనియర్ నేత జలగం కుమారస్వామి శనివారం తెలిపారు. స్థానిక డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో అఖిల భార త కొబ్బరి రైతు సదస్సుకు భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షులు యాళ్ల వెంకటనందం అధ్యక్ష తన జరిగిన సమావేశంలో బికెఎస్ నేత కుమార స్వామి మాట్లాడుతూ అఖిల భారత కొబ్బరి రైతు ల సదస్సు ఈనెల 27, 28 తేదీల్లో అమ లాపురంలో జరుగుతుందని తెలిపారు. ఈ సద స్సుకు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఐదు రాష్ట్రాలు నుండి రైతులు పాల్గొంటారని తెలి పారు. రైతులు అందరూ హాజరు కావాలి అని తెలిపారు. ఈ సమావేశంలో రైతు నాయకులు గోపాల కృష్ణ, భాస్కర రావు, బొక్కా ఆదినారా యణ, తిక్కిరెడ్డి గోపాల కృష్ణ, అప్పారి వెంకట రమణ, చెరుకూరి సూర్య నారాయణరాజు, మాకిరెడ్డి పూర్ణిమ పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధికోసమే ఎస్సీ వర్గీకరణ

విశాలాంధ్ర - జగ్గంపేట : రాజకీయ లబ్ధికోసమే ఎస్సీ వర్గీకరణ అంశాన్ని బయటకు తెచ్చారని మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్ ఆరోపించారు. జగ్గంపేట షాదీఖానాలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో దళిత నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీర్పు రాజ్యాంగ విరుద్ధమన్నారు. సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ విజయవాడలో నేడు సమావేశం నిర్వ హించనున్నట్టు తెలిపారు. మాలలంతా ఏకతా టిపైకి రావాలని, ఎస్సీ వర్గీకరణ జరిగితే ఎస్సీ ల్లోని అన్ని కులాలకు నష్టం జరుగుతుందన్నారు. మందకృష్ణ మాదిగ రాజకీయ ప్రలోభాలకు బిజెపి, టీడీపీతో లాలూచీ పడ్డారన్నారు. అయన ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారని, రాజకీయ లబ్ధి కోసం 59 ఉపకులాలను విడదీయడానికి చూసు న్నారన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సిద్దంతుల కొండబాబు, ఏనుగు పల్లి కృష్ణ, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు మాతా సుబ్ర హ్మణ్యం, దళిత ప్రజా చైతన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు మురారి రవి కుమార్, ఆర్పిఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులి ప్రసాద్, బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వర రావు, నీలపల్లి అప్పారావు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ పెంపకంలో ఆధునిక పద్ధతులు అవలంబించాలి

విశాలాంధ్ర - సీతానగరం, రాజానగరం: ఆయిల్ పామ్ తోటల పెంపకంలో ఆదునిక పద్దతులు అవలంబించి అధిక దిగుబడులు పొం దాలని రాజానగరం నియోజకవర్గ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలోని ఓం శివ శక్తి పీఠం కళ్యాణమం డపంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి హాజరయ్యారు. దీనిలో భాగంగా రైతులకు పామ్ ఆయిల్ మొక్కలను అందించారు. అలాగే రైతులకు పంట సాగు చేయడానికి ఆధునిక యంత్రాలు, పరికరాల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల సాగులో రైతులు మారుతున్న కాలానుగుణంగా ఆధునిక పద్దతులను అవలంబిస్తూ ఆధునిక పరికరాల ద్వారా అధిక దిగుబడిని పొందాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వంలో ఆయిల్ పామ్ తోటల రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం మండలం అనాతవరంకు చెందిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మట్టపర్తి వీర వెంకట సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శని వారం ఉదయం మోటార్ సైకిల్‌పై స్వగ్రామం అయిన అనాతవరం వాసంశెట్టి పాలెంకు వెళ్తుండగా హొం డా సిటీ కారు ఢీ కొట్టింది. దీంతో వీర వెంకట సత్య నారాయణ గాయపడ్డాడు. గాయపడిన వీర వెంకట సత్యనారాయణను అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. ఈ మేరకు ముమ్మిడివరం హెచ్చిజి భైరవ స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుందుల భూషణం కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర- పెరవలి : పెరవలి మండలం తీపర్రు గ్రామ వైసీపీ నాయకులు కుందుల భూపతి తండ్రి కుందుల భూషణం ఇటీవల స్వర్గస్థులైన సంద ర్భంగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీని వాస్ నాయుడు శనివారం పరామర్శించారు. ఈ కార్య క్రమంలోమండలనాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

విశాలాంధ్ర - గండేపల్లి : ఇంటికి తాళం వేసి తన చిన్న కుమారుడు దగ్గరికి వేరే ఊరు వెళ్లి తిరిగి వచ్చి చూసుకునేసరికి బీరువాలో ఉన్న నగదు బం గారం చోరీకి గురి అయ్యాయని, ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గండే పల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామం చక్రవర్తి నగర్ చెందిన బొక్కా సత్య సోయమ్మలు ఆగస్టు ఒకటో తేదీన తన ఇంటికి తాళం వేసి దేవరపల్లిలో ఉంటున్న వాళ్ళ చిన్నబ్బాయి దగ్గరికి వెళ్లి ఆగస్టు 23 సాయం త్రం 04.00 గంటలకు వచ్చి చూసుకునేసరికి ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న కొంత నగదు, బంగారు చెవి దిద్దులు, బంగారు పూసలతాడు మొత్తం కలిసి కాసున్నార బంగారు వస్తువులను దుండగులు అపహరించుకుపోయారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్ఐ తెలిపారు.

అనధికారిక బాలల సంరక్షణ కేంద్రాలపై కఠిన చర్యలు

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో వివిధ స్వచ్ఛంద సంస్థలచే నడుప బడుతున్న బాలలు సంరక్షణ వసతి గృహాలు ప్రత్యేక అధికారులు గత నాలుగు రోజులుగా తనిఖీలు నిర్వహించారని, ప్రత్యేక అధికారుల తనిఖీలలో జిల్లాలో స్వచ్ఛంద సంస్థలచే నిర్వహించబడుతున్న వాటిలో సరియైన అనుమతులు లేకుండా బాలలు సంరక్షణ ప్రమాణాలకు అనుగుణంగా లేని 9 వసతి గృహాలను గుర్తించడం జరిగిందని, వాటిని వెంటనే మూసి వేసి అక్కడ ఉన్న 129 మంది పిల్లలను ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లలో చేర్పించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు ఎవరైనా అనధికారికంగా బాలల సంరక్షణ కేంద్రాలు నిర్వహించినా, నిర్వహించే సంరక్షణ కేంద్రాల్లో సరైన వసతులు లేకపోయినా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి హెచ్చరించారు. కాకినాడ జిల్లాలో సరైన అనుమతులు లేకుండా వివిధ స్వచ్ఛంద సంస్థలచే నడప బడుతున్న బాలల సంరక్షణ వసతి గృహాలు 1. జీవన్ స్రవంతి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ, ఇంద్రపాలెంలో 15 మంది బాలలను గుర్తించడం జరిగిందని, అందులో 11 మంది బాలురు 4 బాలికలు ఉన్నారని, 2. జీవన్ జ్యోతి వెల్ఫేర్ అసోసియేషన్ గొడ్డేటిపాలెం అరట్లకట్ల అందులో 14 మంది బాలలను గుర్తించడం జరిగిందని, 8 మంది బాలురు, 6 గురు బాలికలు ఉన్నారని, 3. హెూం, అగ్రహారం చోల్లంగిలో 5 మందిని గుర్తించడం జరిగిందని అందులో 2 బాలురు, 3 బాలికలు ఉన్నారని, 4. (కల్వరి సందేశ్ మినిస్ట్రీ హెూమ్) శ్యాం హెూమ్ కాకినాడ కచేరి పేటలో 28 మందిని గుర్తించడం జరిగిందని అందులో 21 మంది బాలురు, 7 మంది బాలికలు ఉన్నారని, 5. ఆశీర్వాద్ చిల్డ్రన్ హెూమ్ తునిలో 7 గురిని గుర్తించడం జరిగిందని అందులో 4 బాలురు, 3 బాలికలు ఉన్నారని, 6. ూబతీ ఖీఫ్ప్రవతీం ఎశీఎవ ఎఱఅఱతీఱవం గండేపల్లి మండలంలో 18 మందిని గుర్తించడం జరిగిందని అందులో 15 మంది బాలురు, 3 మంది బాలికలు ఉన్నారని, 7. అమ్మాజి గ్రేస్ అసోసియేషన్ చింతలూరు విలేజ్, ప్రతిపాడు మండలంలో 32 మందిని గుర్తించడం జరిగిందని, అందులో 17 మంది బాలురు, 15 మంది బాలికలు ఉన్నారని, 8. దీవ్ప్రవంటు జుజవఅస్త్రవశ్రీఅఝ్రశ్రీ అత్వతీఅశీతీ ఎఱఅఱతీఱవం, పెద్దశంకర్ల పూడిలో 10 మందిని గుర్తించడం జరిగిందని, అందులో 7 గురు బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారని, 9. న్యూ మెన్ మిషన్ హౌస్ ఆఫ్ హెూప్ ఫర్ బాయ్స్ హెూంలో ప్రత్తిపాడును గుర్తించడం జరిగిందని ఇందులో పిల్లలు ఎవరూ లేరని వసతి గృహం నిర్వహణకు అనుకూలంగా లేదని, జిల్లాలో మొత్తం తొమ్మిది సంస్థలను వెంటనే మూసివేసి అందులో గుర్తించిన 129 మంది పిల్లలు బాలురు 85 మంది, బాలికలు 44 మందిని కాకినాడ జిల్లాలోని 21 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రభుత్వ వసతి గృహాలలో చేర్పించాలని అధికారులను ఆదేశించినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. బాలల సంరక్షణ వసతి గృహాలు ఎక్కడైతే మూసి వేయడం జరుగుతుందో ఆ సమీప వసతి గృహాల్లో చేర్పించాలని ఆదేశించడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్థానిక ఎంఎస్ఎంఈలకు దారిచూపుతున్న జస్ట్ డయల్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : జిల్లాలో ఆగ్రోబేస్, విస్తారమైన తీరప్రాంతం అభివృద్ధి చెందుతున్న కళలు, చేతిపనుల పరిశ్రమ అనేక ఎంఎస్ఎంఈల అభివృద్ధిని సులభతరం చేశాయనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 60,000 ఉద్యం -నమోదిత ఎంఎస్ఎంఈలతో, తూర్పు గోదావరి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తుందన్నారు. తూర్పు గోదావరిలోని స్థానిక వ్యాపారాలు వారిదృశ్యమానతను మెరుగుపరచడానికి, సంభావ్య కస్టమర్‌లతోకనెక్ట్ అవ్వడానికి స్థిరమైన వృద్ధిని సాధించడానికి జస్ట్ డయల్ సహాయంచేస్తోందన్నారు.హార్వెస్ట్ మూన్ మల్టీ ఎనర్జీఇంజీనీరింగ్ టెక్నాలజీస్ యజమాని సురేష్, తన అనుభవాన్ని పంచుకుంటూ, “వాణిజ్య శీతలీకరణఉత్పత్తులతో కూడిన నా వ్యాపారం 2014లోప్రారంభించబడిందన్నారు. తొలుత నేను చాలాకష్టపడ్డాను, కానీ 2016లో జస్ట్‌డయల్‌తో భాగస్వామ్యం చేసుకున్నప్పటి నుండి నా వ్యాపారం ఏడాదికి 20 నుంచి 30 శాతం వృద్ధి నమోదు చేసిందన్నారు. జస్ట్‌డయల్ ఊహించని ఫలితాలను అందిస్తోంది మరియు నా వ్యాపారం రోజురోజుకు అభివృద్ధి చెందుతోందన్నారు. గోదావరి ఆటో పవర్ సిస్టమ్స్ యజమానిసిహెచ్ వెంకట రమణ కోసం, జస్ట్ డయల్ గేమ్ ఛేంజర్‌గా మారిందన్నారు.

సామాజిక తనిఖీలో రూ.75,881 రికవరీ

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 17వ విడత సామాజిక తనిఖీ మండల పరిషత్ అధ్యక్షురాలు పెంకే లక్ష్మీ సత్తిబాబు అధ్యక్షత ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో కే అప్పారావు తెలిపారు. వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు పాల్గొని సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీలో రూ.75,881 లెక్కలలో చూపకపోవడంతో ఆయా సిబ్బంది వద్ద నుండి రికవరీ చేయడం జరుగుతుందని, ఏపీవో రమణ కుమార్ తెలిపారు. ఎంపీడీవో కే అప్పారావు డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి, ఏపీ డి పి వసంత మాధవి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రవిశంకర్, హెచ్ఆర్ మేనేజర్ రాజేష్, డిఆర్డిఏ డిపిఎం భరత్, ఏఈ జి శైలజ, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ వర్ధన్, ఏపీవో రమణ కుమార్ సామాజిక తనిఖీలో పాల్గొని, ఎన్ఆర్ఈజీఎస్, ఎన్టీఆర్ భరోసా, పంచాయ తీరాజ్, వాటర్ ప్రాజెక్ట్, సర్వ శిక్ష అభియాన్ మొదలగు అభివృద్ధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని రమణ కుమార్ పేర్కొన్నారు. ప్రజా వేదికలో గుర్తించిన అంశాలపై లెక్కలలో చూపని సొత్తు రికవరీ చేయుట జరుగుతుందన్నారు. సిబ్బంది నుండి రూ.43,381సిబ్బందికి విధించిన ఫైన్ 31,000, పంచాయతీరాజ్ పనులపై 1500 రూపాయలు రికవరీ చేయుట జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పార్టీ నాయకులు భోగి రెడ్డి కొండబాబు, బండారు మురళి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన

29న మారథాన్ రెడ్ రన్ క్విజ్ పోటీలు : డా వసుంధర

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు, మార్గదర్శకాలతో జిల్లాలో యువతలో ఎయిడ్‌పై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆద్వర్యంలో యూత్ ఫెస్టివల్ కార్యక్రమము ఆగస్టు 29న నిర్వహించడం జరుగుతున్నదని తూర్పు గోదావరి జిల్లా లేప్రసి,ఎయిడ్స్ , టిబి అధికారిణి డా. ఎన్ .వసుంధర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్ట్ 29 న నిర్వహించే యూత్ ఫెస్టివల్ కార్యక్రమములో భాగముగా డిగ్రీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ట్రాన్సజెండర్లతో ఆగస్టు 29వ తేది 5 కే నిర్వహిస్తున్నామన్నారు. ఐదు కిలో మీటర్ల మారథాన్ కార్యక్రమమును ఉదయం 6.30 లకు రాజమహేంద్రవరం లోని వై జంక్షన్ నుండి గోదావరి నదీ తీరాన ఉన్న ఇస్కాన్ టెంపుల్ వరకు వయా నందం గనిరాజు జంక్షన్, కంబాల చెరువు, దేవి చౌక్ , గోకవరం బస్ స్టాండ్, మున్సిపల్ పార్క్, పుష్కర ఘాట్, గోదావరి బండ్ ద్వారా నిర్వహించి విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి రూ.5,700, 4000/- (%Boys/Girls/Transgender%) విభాగాలలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అదీ విధంగా 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 29వ తేది ఆగస్టు 2024న మద్యాహ్నం 2 గంటలకు జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ శాఖాధికారి వారి కార్యాలయములో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకి ప్రథమ బహుమతి గా రూ.7000/- ద్వితీయ బహుమతి రూ.4000/- ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ యూత్ ఫెస్టివల్ కార్యక్రమములో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫోన్ నెంబర్లు 9581531960 / 9949495022 లని సంప్రదించాలని కోరారు.

రొయ్యల చెరువుల వివాదంలో న్యాయవాది పై దాడి

విశాలాంధ్ర - అమలాపురం : ఐ పోలవరం మండలం ఎదుర్లంక వద్ద రొయ్యల చెరువు వద్ద న్యాయవాదిపై ప్రత్యర్థులు దాడిచేసి గాయపరిచారు. ఏదుర్లంకలో 10 ఎకరాల రొయ్యల చెరువుల్ని ముదునూరి రాజశేఖర్ వర్మ అనే న్యాయవాది లీజుకు తీసుకున్నారు. దానితో శుక్రవారం ఆయన ప్రత్యర్థులు బలవంతంగా కొబ్బరి దింపు తీయించారు. ఆ కొబ్బరి కాయల వద్ద శనివారం కాపలా వున్న వర్మ పై 10 మంది ప్రత్యర్థులు దాడి చేసి ముందుగా తెచ్చుకున్న వాహనంలో కొబ్బరికాయలు దొంగిలించుకు పోయారని రాజశేఖర్ వర్మ ఐ పొలవరం పోలీసులకు పిర్యాదు చేశారు. గాయపడిన వర్మ యానాం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామా: మొదటి అంతస్థు, నెం.8-1289, అమాలపురం రోడ్డు, ఆంధ్రాబ్యాంకు దగ్గర, పద్దేశ్వరం, రావులపాలెం, ఆంధ్రప్రదేశ్-533 238 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESRAR01075265/1406437, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:- కాలుకుర్చ సూర్యరావు, తండ్రి:వెంకన్న, కాలకుర్చ అనంతలక్ష్మీ, భర్త: సూర్యరావు, కాలకుర్చ రవితేజ, తండ్రి: సూర్యారావు, సర్వే నెం.108/15, హెచ్ నెం.10-154, మాలపేట, కూటుకులూరు, అనపర్తి, తూర్పు గోదావరి, ఎ.పి-533264. శ్రీ బూసి శేఖర్ బాబు, తండ్రి: అప్పారావు లేటు, హెచ్‌నెం.10-145, మాలపేట, కూటుకులూరు, అనపర్తి, తూర్పు గోదావరి, ఎ.పి-533264. **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.2,05,568/- (రెండులక్షల ఐదువేల ఐదువందల అరవైఎనిమిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి, అనపర్తి, కూటుకులూరు, మాలపేట, హెచ్‌నెం.10-154 దగ్గర, సర్వే నెం.108/15లోని 1404 చ॥అడుగులు గల ఆస్తికి **హద్దులు:** పడమర: పంచాయితి రోడ్డు, తూర్పు: కాలకుర్చ అనంత లక్ష్మీ గారి ఇల్లు, దక్షిణం: పంచాయితి రోడ్డు, ఉత్తరం: కాలకుర్చ ప్రశాంత్ గారి ఇల్లు.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESRAR01065389/1391049, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:- యానాల శ్రీనివాసు, తండ్రి: వెంకన్న, యానాల కనదుర్గ మహాలక్ష్మి, సర్వే నెం.215-1, హెచ్ నెం.3-146, స్టేట్ బ్యాంక్ వీధి, అంగార, కపిలేశ్వరపురం, తూర్పు గోదావరి, ఎ.పి-533307, బండారు ఆదినారాయణ, తండ్రి: ఆనందరావు హెచ్ నెం.11-94, సుబ్బారాయుడు గుడి వీధి, అంగార, కపిలేశ్వరపురం, తూర్పు గోదావరి, ఎ.పి-533307, **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,29,155/- (ఒక లక్ష ఇరవైతొమ్మిదివేల నూట యాభైఐదు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి, కపిలేశ్వరపురం, అంగార, స్టేట్ బ్యాంక్ వీధి, సమీప డోర్ నెం.3-146, సర్వే నెం.215-1లోని 506 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** పడమర: పితాని అనంత లక్ష్మీ గారి ఇల్లు, తూర్పు: దూలం అనంత లక్ష్మీ గారి ఇల్లు, దక్షిణం: సూరంపూడి దుర్గమ్మ గారి ఖాళీ స్థలం, ఉత్తరం: పంచాయితి రోడ్డు.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESRAR00853555/1054155, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:- బాడుగు సతీష్, తండ్రి: నాగేశ్వరరావు, నాతి పద్మవినీలా, భర్త: సతీష్, సర్వే నెం.142/4, డి.నెం.2-102, అంబేద్కర్ వీధి, యేదీత, మండపేట, తూర్పు గోదావరి, ఎ.పి-533234, మొగాడ రాంబాబు, తండ్రి: సత్యనారాయణ, డి.నెం.5-106, అంబేద్కర్ వీధి, యేదీత, మండపేట, తూర్పు గోదావరి, ఎ.పి-533234. **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,63,321/- (ఒక లక్ష అరవైమూడువేల మూడువందల ఇరవైఒక్క రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి, మండపేట, యేదీత, అంబేద్కర్ వీధి, డోర్ నెం.2-102, సర్వే నెం.142/4లోని 1022 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** పడమర: పంచాయితి రోడ్డు, తూర్పు: బెల్లంకొండ రాధాకృష్ణ గారి ఇల్లు, దక్షిణం: సాదె శశికళ గారి ఇల్లు, ఉత్తరం: గారా వెంకట రత్నం గారి ఇల్లు..

వ.నెం.4, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESRAR01017463/1312124, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:- వీధి చంద్రశేఖర్, తండ్రి: వీర్రాజు, వీధి వీర్రాజు, తండ్రి: వెంకన్న, వీధి పాప, భర్త: వీర్రాజు, సర్వే నెం.142/4, డి.నెం.4-160, ఆర్‌సియం రోడ్డు, యేదీత, మండపేట, తూర్పు గోదావరి, ఎ.పి-533234, పైడిమల్ల చిట్టిబాబు, తండ్రి: వెంకట్రావు, డి.నెం.4-126, జగజ్జీవనరావు వీధి, యేదీత, మండపేట, తూర్పు గోదావరి, ఎ.పి-533234. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,32,608/- (ఒక లక్ష ముప్పైరెండువేల ఆరువందల ఎనిమిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి, మండపేట, యేదీత, ఆర్‌సియం రోడ్డు, డోర్ నెం.4-160, సర్వే నెం.142/4లోని 653 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** పడమర: కూర్మన భాస్కరరావు గారి ఇల్లు, తూర్పు: పంచాయితి రోడ్డు, దక్షిణం: వీధి వెంకట్రావు గారి ఇల్లు, ఉత్తరం: వీధి సూరయ్య గారి ఇల్లు.

వ.నెం.5, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESJGG00871543/1083040, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:- కందుల త్రిమూర్తులు, తండ్రి: సత్యనారాయణ, కందుల నాగలక్ష్మీ, భర్త: త్రిమూర్తులు, సర్వే నెం.332, సమీప డోర్ నెం.6-302, రామాయలం దగ్గర, ఏలేశ్వరం, ఏలూరు, తూర్పు గోదావరి, ఎ.పి-533432, కాకర ఏసు, తండ్రి: పద్దయ్య, డి.నెం.5-113, రామాయలం దగ్గర, తిరుమలి, ఏలేశ్వరం, ఏలూరు, తూర్పు గోదావరి, ఎ.పి-533432. **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,12,170/- (ఒక లక్ష పన్నెండువేల నూట డెబ్బై రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి, ఏలూరు, ఏలేశ్వరం, రామాయలం దగ్గర, సమీప డోర్ నెం.6-302, సర్వే నెం.332లోని 872 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** పడమర:పంచాయితి రోడ్డు, తూర్పు: అంకమ్మరెడ్డి భవాని గారి ఇల్లు, దక్షిణం: సిదగం సత్యవతి గారి ఇల్లు, ఉత్తరం: పంచాయితి రోడ్డు.

స్థలం: రావులపాలెం సం/- అధీకృత అధికారి
తేది: 20-08-2024 M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వణుకుతున్న సీతారామనగరం

- విజృంభిస్తున్న విషజ్వరాలు
- ఇంటింటా జ్వర పీడితులు
- కుక్కునూరు సీపీఐ మండల బృందం పరిశీలన

విశాలాంధ్ర-కుక్కునూరు: ఏలూరు జిల్లా కుక్కునూరు మండల పరిధిలోని సీతారామనగరం విష జ్వరాలతో వణికి పోతుంది. వారం రోజుల నుంచి ప్రతి ఇంట్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. పదుల సంఖ్యలో బాధితులు జ్వరాలతో బాధపడుతున్నారు. గ్రామానికి చెందిన పలువురు జ్వరాలతో అల్లాడిపోతున్నారు. స్థానిక గ్రామీణ వైదుల వద్ద వైద్యం పొందినా జ్వరాల తీవ్రత తగ్గక.. జేబులు గుల్లవుతున్నాయని పలువురు బాధితులు ఆవేదన చెందుతున్నారు.కాగా ఆర్థిక స్తోమత ఉన్నవారు భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం వంటి పట్టణాల్లోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కుక్కునూరు సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు శనివారం సీతారామనగరం గ్రామాన్ని సందర్శించి జ్వరాల బారిన పడిన బాధితులను పరామర్శించారు. జ్వరాలు విజృంభిస్తున్నా ప్రత్యేక వైద్య శిబిరాలు గ్రామంలో ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని నాయకుల ఎదుట బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.వైద్య అధికారులు స్పందించి తక్షణమే సీతారామనగరంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో కుక్కునూరు సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి.వెంకటాచారి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కొన్నె. లక్ష్మయ్య,కురాకుల. బాబూరావు,మండల కార్యవర్గ సభ్యులు మేడిపల్లి. రమణయ్య ఉన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదు : డీఎస్పీ

విశాలాంధ్ర - గండేపల్లి : విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసు కోకూడదని పెద్దాపురం డీఎస్పీ లతా కమారి అన్నారు. శనివారం గండేపల్లి మం డలం సూరంపాలెం గ్రామంలో ఉన్న ఆదిత్య యూనివర్సిటీలో పెద్దాపురం డీఎస్పీ లతా కుమారి, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ రావు, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు ఆదిత్య యూనివర్సిటీలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. విద్యార్థులు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల లోనూ డ్రగ్స్‌కు బానిసలు కావద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్ కేసులలో ఇన్వాల్వ్ అయితే తదుపరి అనేక సమస్యలు ఎదుం˘వుతాయని చట్టం పై అవగాహన కల్పించారు.

కమిషనర్‌గా భాను ప్రతాప్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా భాను ప్రతాప్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఈ మేరకు శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో బాధ్యతలు చేపట్టిన భాను ప్రతాప్‌ను అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఆయన మర్యాద పూర్వకంగా కలుసు కొని పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ప్రభుత్వం జరిపిన సాధారణ బదిలీల్లో భాగంగా భాను ప్రతాప్‌ను ఏలూరుకు బదిలీ చేయడంతో శనివారం ఆయన బాధ్యతలు చేపట్టి నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబును మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డిను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చాలు అందజేశారు.

చిక్కాలకి పబ్బినీడి ఘన సన్మానం

విశాలాంధ్ర - కాకినాడ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు, నవ్యాంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావుని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐక్య కాపునాడు వ్యవస్థాపక కన్వీనర్ పబ్బి నీడి వెంకటేశ్వరరావు కాకినాడలో ఘనంగా సన్మానించి, మేమెంటో అంద జేశారు. ఈ సందర్భంగా పబ్బినీడి వెంకటేశ్వర మాట్లాడుతూ కాపుకులస్తులు అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధించాలని, కాపులు రాజ్యాధికార దిశగా పయనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘాల కోఆర్డి నేటర్ కాపురత్న కెవిఆర్ నాయుడు, తిరుమల శెట్టి మురళి శ్రీనివాస్, పవన్, సాయి, శ్రీను పాల్గొన్నారు.

పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలి

కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లాలో ఇకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా పొట్టిలంక గ్రామం నుంచి కడుపు లంక కడియపులంక వరకు కెనాల్ లో బోటింగ్ విహారం చేసే విధానంలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం ఉదయం పర్యాటకశాఖ అధికారులతో కలిసి కడియం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి , జిల్లా పర్యటక అధికారులకు సూచనలు చేస్తూ తూర్పుగోదావరి జిల్లాలో లచేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ తగిన ప్రతిపాదనలను అందజేయాలన్నారు. అందులో భాగంగా ఈకో టూరిజం పై రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఇటీవల కడియపు నర్సరీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించామన్నారు. మరింత మంది పర్యాటకులను ఆకర్షించే రీతిలో బోటింగ్ కార్యకలాపాలను చేపట్టాల్సి ఉందన్నారు. అందుకు అనుగుణంగా పొట్టిలంక గ్రామం నుంచి కడియపులంక గ్రామం వరకు కెనాల్ లో బోటింగ్ కు అనుగుణంగా ప్రతిపాదనలను, డిపిఆర్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. 2027 లో జరిగే గోదావరి పుష్కరాలకు ముందుగానే ఈ ప్రాంతంలో పర్యాటకపరంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. పబ్లిక్ ప్రవేటు భాగస్వామ్యం తో ప్రతి పాదన సిద్ధం చేయాలన్నారు. అందులో భాగంగా సుందరీకరణ, గ్రీనరీ, ఆర్చింగ్ పాయింట్స్, రెస్టారెంట్ తదితర అంశాలను కూడా పరిగణన లోకి తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట పర్యాటక శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి. స్వామినాయుడు జిల్లా టూరిజం అధికారి వెంకటాచలం, తహసిల్దార్ పోసి బాబు, ఎంపిడిఓ రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం : ఎంపీ తంగేళ్ల

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశా కల్పించడమే తమ లక్ష్యమని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ స్థానిక జనసేనపార్టీ ఇంచార్జ్ మర్రెడి శ్రీనివాస్ ప్రోద్బలంతో జిల్లా సంయుక్త కలక్టర్ పర్యవేక్షణలో 40 కంపెనీలు, 2500 ఉద్యోగ అవకాశాలతో పిఠాపురం టౌన్ నందు రాఖీూ స్కూల్‌లో మెగా జాబ్ మేళా జిల్లా వికాస సంస్థ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు 2700 మంది పైగా నిరుద్యోగులు పాల్గొన్నారు. 783 మంది పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి అనేక అవకాశాల కల్పించడం జరుగుతుంది అని అన్నారు. ఈ ఉద్యోగ మేళాకు కాకినాడ జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు, కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిన ఉల్లాసాన్ని పెంచుతాయి

విశాలాంధ్ర - రాజోలు : క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీ కలుగా నిలుస్తాయని ఆడే ఆటల్లో గెలుపోవటములను సహజంగా తీసుకుని స్నేహపూర్వక వాతావర ణాన్ని కల్పించుకోవాలని రాజోలు సిఐ నరేష్ కుమార్ కోరారు. శనివారం రాజోలులో ముదునూరి అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల థైక్వాండో పోటీలలో విజేతలుగా నిలిచిన సిహెచ్ ధరణి(స్టేట్ గొల్డ్) మెడల్ సాధించి వచ్చెనెల 8,9,10 తేదిలలో జరిగే నేషనల్ పోటీలలో పాల్గొనుంది. అమెతో పాటు వై శశిరేఖ(స్టేట్ సిల్వర్), ఎ విజయ కుమార్ (స్టెట్ బ్రంచ్), కె దివ్వతేజ వెంకటేష్ (బ్రాంజ్), వై గంగాబావానీ (సిల్వర్), డి జాహ్నవీ చౌదరి (సిల్వర్)పతకాలను తాడిపత్రిలో జరిగిన స్టేట్ సెలక్షన్‌లో మెడల్స్ సాధించారు. వీరితొ డిస్టిక్ సెలక్షన్‌లో జి దినేష్ ఆదిత్య (బ్రాంజ్), వై కార్తిక్ (సిల్వర్), ఎం అబినయ్(సిల్వర్) కె ధాత్రిజ (సిల్వర్) సాధించారు. క్రిడాకారులను సిఐ చేతుల మీదుగా సత్కరించారు. అనంతరం సిఐ నరేష్ కుమార్ మాటలాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణ, అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ముదూనూరి లతేంద్ర వర్మ, డి మురళీ, కోచ్ మణికుమార్ తదితరులు పాల్గోన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : పంచాయతీ కార్మికుల జీతాల బకాయిల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. జీతాలు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం తన ఇంటికి పెద్దసంఖ్యలో తరలి వచ్చిన పంచాయతీ కార్మికులనుద్దేశించి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడారు. గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని , నిధులు లేక పంచాయతీ లన్నీ స్తంభించి పోయాయని , అభివృద్ధి కార్యక్రమాల సంగతి ఎలా వున్నా, సిబ్బందికి , కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని బొలిశెట్టి అన్నారు. తొలుత ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లా డుతూ ఎన్నో ఏళ్లుగా పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు లేవని , ఇచ్చే కొద్ది పాటి జీతాలను కూడా నెలల తరబడి బకాయి పెడుతున్నారని అన్నారు. కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వడం లేదని, పి.ఎఫ్. , ఈ ఎస్.ఐ. అమలు జరగడం లేదని, కనీసం ఐడి కార్డులు కూడా ఇవ్వలేదని డి. సోమసుందర్ వివరించారు. సర్వీసు, విద్యార్హతలు , నైపుణ్యాలు ఉన్నా కార్మికుల వేతనాలు మాత్రం చాలా కనిష్టంగా ఉన్నాయని , ఇంకా నాలుగు వేలు , ఐదువేల వేతనాలు కూడా పొందుతున్న కార్మికులు కొనసాగడం అన్యాయ మని అన్నారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్య క్షుడు ఓసూరి వీర్రాజు, కార్యదర్శి మందలపర్తి హరీష్, సంయుక్త కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తాడేపల్లి సుబ్బరాజు, కార్యదర్శి తలకాయల సతీష్ కుమార్ తదితరులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కు అందచేశారు.

సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తా : తెదేపా నేత వలవల బాబ్జీ హామీ

పంచాయతీ కార్మికుల పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని, నెలల తరబడి వేతనాలు బకాయిలు పెడితే వారి కుటుంబాలు ఎలా జీవిస్తాయని, వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వలవల బాబ్జీ హామీ ఇచ్చారు. తన కార్యాలయంలో శనివారం తనను కలిసిన పంచాయతీ కార్మికుల సమావేశంలో బాబ్జీ మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సమస్యలను వివరిస్తూ ఎఐటియుసి ఏరియా కమిటీ తరపున ఒక వినతిపత్రాన్ని బాబ్జీ కి అందచేసారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు సోమసుందర్ , ఓసూరి వీర్రాజు, మందలపర్తి హరీష్, కళింగ లక్ష్మణరావు, తాడికొండ శ్రీనివాసరావు, తాడేపల్లి సుబ్బరాజు , తలకాయల సతీష్ కుమార్ పాల్గొన్నారు. నియోజక వర్గంలోని సుమారు 40 గ్రామాలనుండి పంచా యతీ కార్మికులు తరలివచ్చి తమ సమస్యలను విన్నవించారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర -తణుకు : స్థానిక ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాల లో శనివారం జూనియర్ ఇంటర్ విద్యార్థినిల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ భూపతి రాజు హిమబిందు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా,, కె ఆనంద్ (న్యూరో సైకియాట్రిస్ట్, ప్రియాంక నర్సింగ్ హెూమ్)పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించే ప్రయత్నంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిరాశ పడకుండా, సమయపాలన అలవర్చుకొని లక్ష్యాన్ని సాధించాలని, ప్రతి విద్యార్థిని ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థితిలోకి వెళ్లడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, సెల్ ఫోన్ వలన జ్ఞాపక శక్తి, నిద్రలేమి వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కావున సెల్ ఫోన్ ను కేవలం చదువుకు సంబంధించిన మంచి విషయాలకు మాత్రమే వాడాలని ఆయన తెలిపారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, నిజాయితీ, మంచి ప్రవర్తన కలిగి పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె అన్నారు. ట్రెజరర్ నందిగం సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద గ్లోబల్ స్కూల్ సెక్రెటరీ చిట్టూరి రీనాసాయి, ఎస్ డి కాలేజ్ ప్రిన్సిపల్ వి వి వి సత్యనారాయణ రెడ్డి, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొని అనేక సాంస్కృతి కార్యక్రమాలతో అందరిని అలరించారు.

భక్తులతో కిటకిటలాడిన చినవెంకన్న ఆలయం

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : ద్వారకా తిరుమల చినవెంకన్న ఆలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. శ్రావణమాసంతో పాటు వివాహ ముహూర్తాలు అధిక సంఖ్యలో ఉండటంతో వేకువ జామునుండే ఆలయ పరిసరాలన్నీ భక్తులతో నిండిపోయాయి. టికెట్ కౌంటర్లు, కేశఖండనశాల వద్ద భక్తులు బారులు తీరారు. సుమారు 35వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. తూర్పు గాలి గోపురం నుండి జంటగోపురాల వరకు క్యూలైన్లలో భక్తులు వేచిఉన్నారు. సాధారణ దర్శనానికి 3 గంటలు సమయం వేచిఉన్నారు. శ్రీవారి టోల్ గేటు వద్ద అధికసంఖ్యలో వాహనాలు నిలిచి పోయాయి. శ్రీవారి ఆలయంతోపాటు కొండమీద శివాలయం, శ్రీకుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారు. సుమారు 10వేల మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి ఏలూరుకు చెందిన కే.రత్నసంపత్ దంపతులు రూ.1,11, 116/లు విరాళాన్ని దేవస్థానం అధికారులకు అందజేశారు.

జనసంద్రంగా వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వాడపల్లి గ్రామంలోని స్వామివారి గోవింద స్వరాలతో మార్మోగిన చందన వెంకన్న క్షేత్రం కోనసీమ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్ర నలుదిక్కుల నుండి భక్తులు తరలివచ్చి ఏడువారాల వెంకన్నను దర్శించుకున్న దివ్య ఆశీస్సులు పొందుతున్నారు. దూర ప్రాంతాల నుండి కాలినడక నుండి వచ్చే భక్తులు శుక్రవారం సాయంత్రానికి ఆలయానికి చేరుకుని ఆలయ ప్రకార మండపంలో సేద తీరుతున్నారు. శనివారం తెల్లవారుజామున గౌతమీ గోదావరిలో తల స్నానాలను ఆచరించి, మొక్కుబడులు చెల్లించు కునే భక్తులు తలనీలాలు స్వామి వారికి సమర్పించుకుని సంప్రదాయ వస్త్రధారణలతో స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రతిక్షణాలు నిర్వహిస్తూ గోవిందా గోవిందా హరి గోవిందా, అనే నామస్వారాలతో ఆలయమంతా మారుమోగినది. స్వామివారి ఆలయ సన్నిధిలో ఐశ్వర్య లక్ష్మీ హెూమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి సుప్రభాత సేవ మేలుకొలుపు సేవ, స్వామివారి పుష్పాలంకరణ అనంతరం స్వామివారి మొదటి హారతితో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఏడువారాల నోము నోసుకొనే భక్తులు చందన వెంకటేశ్వర స్వామిని నిలువెత్తు స్వరూపాన్ని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో చిన్నారులతో వెంకటేశ్వర స్వామి చరిత్ర గానంతో నృత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందు తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ బి కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం ఒక రోజే ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 15,82,346/-, అన్నదాన ప్రసాదం ద్వారా స్వామి సేవా రూ. 2,65,964/-. లడ్డు విక్రయం ద్వారా రూ. 4,62,000/-, ఆన్లైన్ ద్వారా రూ. 1,28,800/-, భక్తుల విరాళం ద్వారా రూ. 58,142/-, సేవలు వల్ల ఆదాయం రూ. 31, 900/- మొత్తం రూ. 25,29, 152/- మధ్యాహ్నం మూడుగంటల వరకు వచ్చిన ఆదాయం. ఆలయ కార్యనిర్వహణ అధికారి బి కిషోర్ కుమార్, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.

పాఠశాలల్లో అలరించిన కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - రాజానగరం : శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ పాఠశాలల్లో చిన్నారులు ప్రదర్శించిన శ్రీకృష్ణ,గోపిక వేషధారణలు అందర్నీ ఆకటుకున్నాయి. మండలంలోని కానవరం గ్రామంలోని గాయత్రి విద్యాసంస్థల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు విద్యాసంస్థలు ఛైర్మన్ వివివిఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్దులు శ్రీకృష్ణ, గోపిక వేషధారణలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. అలాగే కృష్ణాష్టమి పండగలో ప్రధాన ఘట్టమైన ఒట్టుకొట్టు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే మండల కేంద్రమైన రాజానగరంలోని దివ్య విద్యాసంస్థలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు విద్యాసంస్థలు ఛైర్మన్ బర్ల సత్యనారాయణ,సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ బర్ల సుబ్బలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలు వైభవంగా నిర్వహించారు.దీనిలో భాగంగా చిన్నారులు వేసినటువంటి వివిధ రకాల గోపికలు మరియు శ్రీకృష్ణుని వేషధారణలు, ఉట్టి కార్యక్రమం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కొత్తపల్లి సుబ్బారాయుడు పుట్టినరోజు వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయకర్

విశాలాంధ్ర-నరసాపురం : మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు స్థానిక రుస్తుంభాద ఆయన నివాసం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో నియోజకవర్గ ప్రజలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆయనచే అభిమానులు భారి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కొత్తపల్లి సుబ్బారాయుడును కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సుబ్బా రాయుడికి తినిపించారు సుబ్బారాయుడు కలిసిన వారిలో జనసేన నాయకులు టిడిపి నాయకులు కొత్తపల్లి అభిమానులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు పాల్గొన్నారు.

జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులవుతున్న నాయకులు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయంలో, ప్రజా సేవలో చూపిస్తున్న పరిణితి, కూటమి ప్రభుత్వ ప్రజా రంజక పాలనను చూసి నాయకులు జనసేనలో చేరుతున్నారని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.రూరల్ మండలం జగన్నాథపురం సర్పంచ్ ఉంద్రాజవరపు చంద్రికను శనివారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన జెండావా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలని తపించిన వారు ఎవరినైనా పార్టీలోకి ఆహ్వానిస్తామని అలా అని పార్టీ కోసం ముందు నుంచి పాటుపడిన వారిని విస్మరించబోమని స్పష్టం చేశారు. ఆమె వెంట జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, గ్రామ జనసేన నాయకులు గడ్డం సాల్మన్ రాజు, పుల్ల అన్నవరం, తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ దోమల నివారణ

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా మలేరియా విభాగం వారితో 30వ డివిజన్ లోని మంచినీళ్లు తోట, ఏటిగట్టు, మోతే వారి తోట, తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలనలకు స్ప్రేయింగ్, మురుగు కాలువ కల్వర్టు కింద ఫాగింగ్, ఖాళీ స్థలలోఉన్న నిలవనీటిలో ఆయిల్ బాల్స్ వేసినట్టు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాలతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు పారిశుద్ధ్య కార్మికుల మస్తర్ పాయింట్లను ఆకస్మిక తనిఖీ చేశారు. పలు డివిజన్లో తిరిగి పారిశుద్ధ్య పనులను, డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పప్పు ఉమామహేశ్వరరావు ,మలేరియా ఇన్స్పెక్టర్ దత్తి వేణుగోపాల్ స్వామి, శానిటరి ఇన్స్పెక్టర్ కె.స్టీఫెన్ రాజు, ఆరోగ్య కార్య దర్శి, ఆశా కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

భాష్యంలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి : దేవరపల్లి భాష్యం స్కూల్ నందు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. శ్రీకృష్ణ గోపిక వేషధారులైన విద్యార్థిని విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి వేరయ్య నాయుడు మాట్లాడు తూ జంతువులపై దయ, ప్రకృతిపై ప్రేమ తారతమ్యాలు లేని స్నేహం పరిపాలనా విలువలు, జీవిత తత్వం వంటి వెలువైన విషయాలను శ్రీకృష్ణుని ద్వారా గ్రహించవచ్చని అన్నారు. చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షజ్నా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తీరంలో కోనెం చేపలు కోలాహలం

ఒక్క రోజులో కోటికి పైబడి మత్స్య సంపద

విశాలాంధ్ర - యుకొత్తపల్లి : వేటకు వెళ్లిన మత్స్యకారుల వలలకు ఒక్క రోజులో అక్షరాల రూ.కోటి రూపాయలు మత్స్య సంపద లభించింది.దీంతో అమీనా బాద్ రేవు అంత చేపలతో, మత్స్య కారులతో కిటకిటలాడింది. ఉప్పాడ తీరంలో కోనెం చేపలు ఇటీవల కాలంలో మత్స్యకారులకు లభించడం లేదు. వేటకు వెళ్లిన సముద్రంలో సంపద లేక నిరాశగా ఉన్న గంగ పుత్రులకు ఈ రెండురోజుల్లో భారీ మత్స్య సంపద లభించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి కోటి రూపాయలు పైబడి మత్స్య సంపద దక్కడంతో తీరం కిటకిటలాడింది. చెన్నై, బెంగుళూరు, కేరళ వంటి రాష్ట్రాలకు ఈ కొనెం చేపలు ఎగుమతి చేశారు. చేపలలో అత్యంత కీలకమైన చేప కోనేము చేప ఈ చేప రుచి చాలా బాగుంటుందని చెబుతున్నారు.

నీట్‌లో సీట్లు సాధించిన ఆదిత్య విద్యార్థులు

విశాలాంధ్ర - కాకినాడ : నీజుజు-2024 పరీక్షల్లో ఆదిత్య జూనియర్ కాలేజి, గంగరాజునగర్ బ్రాంచి విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయం సాధించి, ప్రతిష్ఠాత్మకమైన జీఖ్రువీజు= లో ఇద్దరు విద్యార్థులు వి సృజన్ (715 మార్కులు), ఎమ్ విశ్వంత్ (705 మార్కులు), మరియు ప్రతిష్ఠాత్మకమైన చా××మీా లోనూ మరో ముగ్గురు విద్యార్థులు వై నైమితారాణి (705 మార్కులు), ఎన్ రవికిరణ్ (710 మార్కులు), ఆర్ రామ్‌గోపాల్ (695 మార్కులు)లు మెడికల్ (వీదీదీ) సీట్లు సాధించారని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. ఈ విజ యాన్ని అందుకున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీఎన్‌కె దీపక్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ జె మోయినా అభినందించారు.

సర్కిల్ టు సెర్చ్ తో సామ్‌సంగ్ గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సామ్‌సంగ్ గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ స్మార్ట్‌ఫోన్‌లు సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్‌తో అందుబాటులోకి వచ్చాయి. పరిమిత వ్యవధి ఆఫర్ కింద, గెలాక్సీ ఏ55 5జీ ధర రూ. 33,999, గెలాక్సీ ఏ35 5జీ ధర రూ. 25,999గా వుంది. ఇవి గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్, ఏఐ ద్వారా మెరుగుపరచబడిన కెమెరా ఫీచర్లు, సామ్‌సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్‌గ్రేడ్‌లు, ఐదేళ్ల భద్రతా నవీకరణలతో సహా బహుళ ప్రతిష్ఠాత్మక ఫీచర్లను కలిగి ఉన్నాయి.

ఇసుక రవాణాకు 134 వాహనాలు అనుమతి

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి
- ఇసుక రవాణాకు వాహనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- ఇతర జిల్లాల వాహనాల పేర్లు రిజిస్ట్రేషన్ ఆయా జిల్లాల్లో తప్పనిసరి
- ఇక్కడ కూడా వారి ఐచ్ఛికత మేరకు రిజిస్ట్రేషన్ చేపట్టాలి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఉచిత ఇసుక రవాణా చార్జీలు వసూలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించిన ధరలను అనుసరించి స్లాట్ నమోదు చేసే సమయంలో రవాణా చార్జీలను వసూళ్ళ చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఆర్డీఓ కొవ్వూరు, రాజమహేంద్రవరం, మైన్స్ , ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయ ఎస్సిసి, నిడదవోలు, పెరవలి తహసీల్దార్లు లతో వీడియో కాన్ఫరెన్స్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, మైన్స్ ఏ డి ఎమ్. సుబ్రహ్మణ్యం , డి టి సి కేవి కృష్ణా రావు, ఆర్ అండ్ బి ఈ ఈ ఎస్బివి రెడ్డి లతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉచిత ఇసుక రవాణ చేసే విధానంలో అధిక చార్జీలు వసూలును నియంత్రించే క్రమంలో జిల్లాలో ఇసుక రవాణ చేసే వాహనాలను గుర్తించి. ధ్రువీకరణ చేసే అధికారం జిల్లా రవాణా అధికారులదే అన్నారు. వారి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాలను అనుమతించడం జరుగుతుందని, ఇప్పటి వరకు 134 లారీలు జిల్లాలో వాటి వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఆవిధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి జాబితాను ఆయా ఇసుక రీచ్ వద్ద, బుకింగ్ పాయింట్ వద్ద అందుబాటులో ఉంచనున్నట్లు, అదే విధంగా ఆయా వాహనాల నుంచి వసూలు చెయ్యాల్సిన రవాణా ఛార్జీలు కూడా నిర్ధారించిన ధరల పట్టిక ఇవ్వడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాల వివరాలుతో కూడిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇతర జిల్లాల నుంచి వస్తున్న వాహనలకి చెంది ఆయా జిల్లాల్లో నిర్దేశిం చిన ధరల పట్టిక ఆధారంగా, అక్కడ రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాల జాబితా ఆధారంగా వాటిని అనుమతించడం, ఆమేరకు రవాణా ఛార్జీలు చెల్లింపులు సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ కూడా వారి ఐచ్ఛికత మేరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాల నుంచి , జిల్లాలో నిర్దేశించిన రవాణా ఛార్జీలను అనుసరించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పర్యవేక్షణ అధికారిగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు.

'వ్యక్తిత్వ వికాసం, అభిరుచులు' పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో 24 శనివారం ఉదయం ఆలూమ్ని ఆడిటోరియం నందు ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్స్ (ఇఒడబ్ల్యు&జి) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో మన ఊరు ఫౌండేషన్, కోరమండల్ ఫెర్టిలైజర్స్, రోటరీ క్లబ్, ఆదిత్య విద్యాసంస్థలు, ధరిత్రీ రక్షణ సమితి, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల సహకారంతో విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం మరియు అభిరుచులు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఇన్‌ఛార్జి ఉపకలపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ముఖ్యవక్తగా కాకినాడ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఎస్ భరణి, ఐఎఫ్ఎస్, అతిథిగా రంపచోడవరం జిల్లా ఫారెస్ట్ అధికారి జిజి నరేంద్రన్, ఐఎఫ్ఎస్ విచ్చేయగా ఇఒడబ్ల్యు&జి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ యువి రత్నకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకలపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతీ మనిషి జీవితకాలపు విద్యార్థి అని, జ్ఞాననేత్రంతో మనం ప్రపంచాన్ని చూడాలన్నారు. పర్వతాలను జయించిన అడవి రాణి ఎస్ భరణి, ఐఎఫ్ఎస్ అని పేర్కొన్నారు. టాంజానియాలోని కిలి మంజారో పర్వాతాన్ని అధిరోహించిన తొలి సివిల్ సర్వెంట్ ఎస్ భరణి, ఐఎఫ్ఎస్ అని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు చిన్నతనం నుండే తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అందం అనేది మన గమ్యంలో ఉండదని, అది మన జీవన ప్రయాణంలో ఉంటుందని, మీరు కాకపోతే, ఎవరు? ఇప్పుడు కాకపోతే, ఎప్పుడు? అనే పదాలను ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాకారం చేసుకునేలా ముందుకు వెళ్లాలన్నారు. కాకినాడ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఎస్ భరణి, ఐఎఫ్ఎస్ 'నా ప్రయాణం' అనే అంశంతో తన జీవితంలో జరిగిన సంఘటనలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. మన జీవిత ప్రయాణంలో గెలుపోటములు సహజమని, వాటిని అధిగమించి మనలోని సానుకూల అంశాలను అన్వేషించి ముందుకు వెళ్లినపుడే విజయం వరిస్తుందన్నారు. వయస్సు పెరిగినా మనలోని మనస్సు ఎప్పుడూ చిన్న పిల్లవాడిలానే ఉంటుందని, ప్రతీ సానుకూలతను అన్వేషించి విజయాన్ని అందుకోవాలన్నారు. కళాశాల స్థాయిలో విద్యార్థులకు అనేక రంగాలలో ఎన్నో అవకాశాలు లభిస్తాయని, ఆ అవకాశాలను అందిపుచ్చుకుని మనల్ని మనం మార్చుకున్నప్పుడే విజేతలుగా నిలుస్తామన్నారు. ఎటువంటి ప్రతికూలత అంశంలోనైనా భయపడకూడదని, ధైర్యంగా ముందడుగు వేసి అనుకున్న లక్ష్యం కోసం కృషి చేయాలన్నారు. ఎదుటవారి కోసం ఆలోచించకుండా మనలోని మనస్సు చెప్పినట్లు నడుచుకున్నప్పుడే మనం చేయగలమనే నమ్మకం ఏర్పడుతుందన్నారు. మనం ఎగరలేనప్పుడు పరిగెత్తాలని, పరిగెత్తలేనపుడు నడవాలని, నడవలేనపుడు పాకుతూ నడిచే వరకు ప్రయత్నం చేసినపుడే విజయం వైపు అడుగులు పడతాయన్నారు. ధృడమైన వ్యక్తిత్వాన్ని, నడవడికను అలవర్చుకుని కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారం ఉన్నప్పుడు మనం ఏర్పర్చుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు మార్గం సుగుమమవుతుందన్నారు. అటువంటి ధృడసంకల్పంతో ఐఎఫ్ఎస్ అధికారిణిగా విధులు నిర్వర్తిస్తున్న తనకు పర్వతారోహణపై మక్కువ ఏర్పడడంతో దాన్ని ఒక అభిరుచిగా మలచుకున్నానన్నారు. ఆ అభిరుచితో డార్జిలింగ్‌లోని హిమాలయన్ మౌంటనీరింగ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందానన్నారు. కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తాను ఆ విజయాన్ని మహిళలకు అంకితం చేశానన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీన యూరప్‌లోనే అతి పెద్దదైన రష్యాలోని ఎల్బ్రస్ పర్వతాన్ని ఎంత ఒత్తిడి ఎదురైనా చిరునవ్వుతో అధిరోహించానన్నారు. ఎంత ఒత్తిడి ఉన్నా చిరునవ్వుతో ఉండాలని, ఆ చిరునవ్వు ఉన్నప్పుడు మనం కిందపడినా ఆత్మవిశ్వాసంతో మళ్లీ లేవగలమన్నారు.

తదుపరి జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఎస్ భరణి, ఐఎఫ్ఎస్ విద్యార్థులతో ముచ్చటించి వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. రంపచోడవరం జిల్లా ఫారెస్ట్ అధికారి జిజి నరేంద్రన్, ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న అందరికీ ఇప్పటికే ఒక లక్ష్యం ఉంటుందని, వాటిని సాధించేందుకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలన్నారు. విద్యార్థిగా మీరు ఎంత నేర్చుకుంటారో మీకు నచ్చిన రంగంలో అంతే సరదాగా గడపాలని సూచించారు. అనంతరం కాకినాడ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఎస్ భరణి, ఐఎఫ్ఎస్, రంపచోడవరం జిల్లా ఫారెస్ట్ అధికారి జిజి నరేంద్రన్, ఐఎఫ్ఎస్ దంపతులను అతిథులు, అధికారులు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపకలపతి ప్రొ జివిఆర్ ప్రసాదరాజు, ఇఒడబ్ల్యు&జి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ యువి రత్నకుమారి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ సుగుణ, బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ ఛైర్మన్ డా బాదం బాలకృష్ణ, ధరిత్రీ రక్షణ సమితి అధ్యక్షురాలు సురేఖ, మనఊరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు విద్యా సాగర్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బి ఆనంద్, కోరమండల్ ఫెర్టిలైజర్స్ నుండి పద్మనాభం, కంపెనీ ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జిల్లా అధికారులు, అధ్యాపకులు, జెఎన్‌టియుకె, ఐడియల్ ఇంజనీరింగ్ కళాశాల మరియు మున్సిపల్ హైస్కూళ్ల నుండి 400మంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.